విలేకరులు కావలెను
TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక




సంపుటి: 16 | సంచిక : 87 | గురువారం 23. 7. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00



## పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

- అమెరికాతో పూర్తి స్థాయి యుద్ధమే: ఇరాన్ అధ్యక్షుడు
- ప్రపంచవ్యాప్తంగా అమెరికన్లకు భద్రతా హెచ్చరికలు
- హోర్ముజ్ జలసంధి ఉద్రిక్తతతో చమురు సరఫరాపై ఆందోళన

వివరాలు లో..

## పాక్‌తో సింధూ జలాల ఒప్పందం



- ఇప్పుడున్నట్లుగా కొనసాగడం కుదరదు
- కృతనిశ్చయంతో ఉన్న కేంద్ర ప్రభుత్వం

2

## నీట్ పేపర్ లీక్‌పై స్పందించిన ప్రధాని

- పిల్లలను రెచ్చగొట్టదన్న మోడీ
- నిందితులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

2



# వాళ్ల తప్పులు ప్రశ్నిస్తున్నందుకే నాపై కుట్ర

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- ఓటరు జాబితా సమగ్ర సవరణపై బీఎల్‌ఏలతో కొడంగల్‌లో సమావేశం
- 'ప్రతి పేదవాడికి మంచి చేసేందకు కృషి చేస్తున్నాం.
- ఈ క్రమంలో రోజుకు 18 గంటలు పనిచేసినా సమయం సరిపోవట్లేదు.
- నన్ను దెబ్బతీసేందుకు కాంగ్రెస్‌కు ఓట్లు వేసినవాళ్ల ఓట్లు తొలగించేందుకు ప్రయత్నం
- కొడంగల్‌లో దెబ్బతీస్తే రాష్ట్ర స్థాయికి రాలేడు అని ఆలోచిస్తున్నారు
- ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు 90శాతం కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తారు.
- వారి ఓట్లు తొలగిద్దామని చూస్తున్నారు.
- ఓటరు జాబితాలో లేకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావు.
- గతంతో పోలిస్తే సరైన వివరాలు లేకపోతే పక్కన పెడతారు.
- అనుమానాస్పదంగా ఉంటే సరైన ఆధారాలు చూపి ఓటర్లుగా నమోదు చేసుకోవాలి



హైదరాబాద్: ఢిల్లీలో నిన్న ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీతో పాటు విపక్షనేతల అరెస్టుకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో చలో లోక్‌భవన్ కార్యక్రమం చేపట్టారు. హైదరాబాద్ నెక్లెస్‌రోడ్ నుంచి లోక్‌భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అజారుద్దీన్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ర్యాలీ లోక్‌భవన్‌కు చేరుకున్న వెంటనే మంత్రులు, కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు.

హైదరాబాద్ తెలంగాణ వాణి)ఝ



# హైదరాబాద్‌లో చలో లోక్‌భవన్

# మంత్రులు, కాంగ్రెస్ నేతల అరెస్ట

## ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలి

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- రాహుల్‌గాంధీ, ప్రియాంక అరెస్టును వ్యతిరేకిస్తూ కొడంగల్‌లోని అంబేద్కర్ కూడలిలో చేపట్టిన నిరసన
- నీట్ ప్రశ్నపత్రాలను పల్లీబఠానీల్లా కోట్ల రూపాయలకు అమ్ముతున్నారు
- రాజకీయ పార్టీలకతీతంగా దేశవ్యాప్తంగా నిరసనలు
- ప్రజా ఆందోళనలు పరిగణనలోకి తీసుకుని ధర్మేంద్ర ప్రధాన్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి
- "లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో ధర్మేంద్రప్రదాన్ చెలగాటం ఆడారు.
- పార్లమెంట్ ఉభయసభల్లో.. ప్రశ్నపత్రాల లీకేజీ అంశంపై చర్చించాలి
- కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి అడిగినా ప్రభుత్వం అనుమతించడం లేదు.





## విద్యుత్ రంగానికి రూ.56 కోట్ల అభివృద్ధి వరాలు

- ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క
- తెలంగాణను విద్యుత్ రంగంలో దేశానికి ఆదర్శరాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు
- విద్యుత్ ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ
- వ్యవస్థలను ఆధునికీకరిస్తూ ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్
- పరిశ్రమలు, వాణిజ్య రంగం, గృహ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం
- లేకుండా విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నాం
- టీజీఎన్‌పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష



## కాంగ్రెస్ ధర్నాలు రాజకీయ డ్రామాలే

- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- దేశంలో కాంగ్రెస్‌ను అసలు ప్రతిపక్షంగానే ప్రజలు గుర్తించడం లేదు
- సీజేపీ (కాక్రోచ్ పార్టీ)తో పోటీ పడేందుకే కాంగ్రెస్ ఇటువంటి ధర్నాలు
- రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా ఉన్నంత కాలం బీజేపీకే లాభం
- ప్రధాని నివాసం ముందు ధర్నా పేరుతో శాంతిభద్రతలకు విఘాతం

## అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకూడదు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఎస్ఐఆర్ కార్యక్రమాల పర్యవేక్షణ కమిటీతో సమావేశం
- రాష్ట్రంలో లక్షల మంది ఓటర్ల పూర్తి వివరాలు తొలగిస్తున్నారు.
- ఈ మొత్తం ప్రక్రియలో అర్హులైన ఒక్క ఓటరు కూడా మిస్ కాకూడదు
- ఆగస్టు 10న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదలైన అసలు పని ప్రారంభం




## 0 ఏళ్లలో 152 పరీక్షల పేపర్లు లీక్: రాహుల్ గాంధీ

- చివరి నిమిషంలో ప్రశ్నపత్రాల లీకేజీ వంటి ఘటనలతో విద్యార్థులు తీవ్ర ఒత్తిడి
- నీట్ అవకతవకలపై దేశవ్యాప్తంగా ప్రతిపక్షాల ఆందోళనలు
- 'విద్యార్థుల విషయంలో ఏం జరుగుతోంది.
- పారదర్శకమైన విద్యా వ్యవస్థ కావాలని యువత కోరుతోంది.
- కానీ, ఈ ప్రభుత్వం శాంతియుతంగా నిరసనలు చేస్తున్న వారిపై లాఠీఛార్జ్ చేయించింది.
- మధ్యతరగతి కుటుంబాలకు చదువు ఆర్థిక భారంగా మారింది.
- విద్యపై రూ.1.4లక్షల కోట్ల బడ్జెట్‌ను కేటాయించినట్లు కేంద్రం చెబుతోంది.
- గత దశాబ్ద కాలంలో దేశవ్యాప్తంగా 152 పరీక్షల పత్రాలు లీక్ అయ్యాయి.
- దీని వల్ల 7.50కోట్ల మంది విద్యార్థులు నష్టపోయారు.
- విద్యార్థులు ఎంత బాధపడుతున్నా.. ఈ ప్రభుత్వం లెక్కచేయట్లేదు.
- ఈ పేపర్ లీకేజీ ఘటనల్లో ఇప్పటివరకు శిక్షపడిన నేరస్థుల సంఖ్య సున్నా"

## ధాన్యం కొనుగోళ్లకు గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్ తెలంగాణ వాణి)

రాష్ట్రంలో అదనంగా ధాన్యం కొనుగోలు చేసేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రబీ సీజన్‌కు సంబంధించి అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నులు(బియ్యం రూపంలో) పెంచేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. సవరించిన అంచనా ప్రకారం మొత్తం 43 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా వాహనాల లొకేషన్ ట్రాకింగ్?ను సెప్టెంబర్ నాటికి పూర్తిగా అమలు చేయాలని నిర్ణయించింది. వడ్ల కొనుగోలు అంచనాను పెంచినందుకు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్?కు కేంద్ర మంత్రి బండి సంజయ్ ధన్యవాదాలు తెలిపారు. ఇవాళ పార్లమెంట్?లో పీయూష్ గోయల్‌ను కలిసి తెలంగాణ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వడ్ల కొనుగోలు అంచనాను పెంచినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## రేపు తెలంగాణలో విద్యాసంస్థల బంద్

- దేశవ్యాప్తంగా కలకలం రేపిన 'నీట్'పరీక్షల పేపర్ లీకేజీలపై నిరసన
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవికి రాజీనామా చేయాలి
- పరీక్షల నిర్వహణలో విఫలమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలి.
- ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగినదాడులపై పారదర్శక విచారణ జరపాలి





## భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి రండి..



## సీతారాంపురం స్టేజీ వద్ద ఆర్టీసీ బస్సును, ఢీ కొట్టిన లారీ

### తృటిలో తప్పిన పెను ప్రమాదం






**సీతారాంపురం జులై 22 (తెలంగాణ వాణి జిల్లా బ్యూరో )**
చిలుకూరు మండలం సీతారాంపురం స్టేజీ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రయాణికులు తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. మిర్యాలగూడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మిర్యాలగూడ నుంచి కోదాడ వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సు సీతారాంపురం స్టేజీ వద్ద ప్రయాణికులను ఎక్కించుకుంటుండగా, వెనుక నుంచి అతివేగంతో వచ్చిన హుజూర్‌నగర్‌కు చెందిన పార్థసారథి ట్రాన్స్‌పోర్టు సిమెంట్ లారీ బస్సును బలంగా ఢీకొట్టింది. ఆ సమయంలో బస్సులో మొత్తం 68 మంది ప్రయాణికులు ఉన్నారు. లారీ బస్సును వెనుక నుంచి బలంగా ఢీకొట్టడంతో ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనలో ఎనిమిది మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కోదాడ ఆర్టీవో జిలానీ, చిలుకూరు తహసిల్దార్ ధ్రువ కుమార్ ఏఎస్ఐ ఎస్సై వెంకటేశ్వరరావు ఎస్.కె. సలీం, సతీష్, అరవింద్‌లతో కలిసి వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాద తీవ్రతను పరిశీలించిన సహాయక చర్యలను పర్యవేక్షించారు. ప్రయాణికులకు ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎల్‌నినోపై రైతులకు అవగాహన..

## ఆరుతడి పంటలు సాగు చేయాలి





**కోరుట్ల రూరల్, జూలై 22 (తెలంగాణ వాణి):**
కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రానున్న రోజుల్లో వర్షపాతం, భూగర్భ జలాలు తగ్గే అవకాశం ఉన్నందున వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి జొన్న, సజ్జ, రాగులు, కంది, పెసర, మినుములు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సుమలత, రామకృష్ణ మధుకర్, మండల వ్యవసాయ అధికారి నాగమణి, ఏఈవో ఫెమినా ఆస్మా, సర్పంచ్ ధ్యాగ గంగాధర్, కార్యదర్శి శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై లాఠీచార్జి ప్రజాస్వామ్య విరుద్ధం: సీపీఎం




**తల్లాడ, జూలై 22 (తెలంగాణ వాణి):**
ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీపై నిరసన తెలుపుతున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని ఖండిస్తూ తల్లాడ మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల శాంతియుత నిరసనపై లాఠీచార్జి చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. బీజేపీ పాలనలో పలు పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆరోపించారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు సీపీఎం సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చలమాల విట్టల్‌రావు, అయినాల రామలింగేశ్వరరావు, కొలికపోగు సర్వేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, చల్లా నాగేశ్వరరావు, సత్తెనపల్లి నరేష్, వేలాద్రి, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల పాఠశాలలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, జూలై 22 (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను బుధవారం జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్‌లో ఉన్న శ్రీ సత్యసాయి మానసిక వికలాంగుల పాఠశాలలో బీఆర్ఎస్వీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొమ్ము నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ చిత్రపటానికి శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి వారితో ఆప్యాయంగా మమేకమయ్యారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలతో కలిసి జన్మదిన వేడుకలను నిర్వహించడం ద్వారా సేవా భావాన్ని చాటిచెప్పారు.
ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షుడు కొమ్ము నరేష్, 8వ వార్డు కౌన్సిలర్ కొలుగూరి సురేష్, నాయకుడు జవాజి అనిల్



మాట్లాడుతూ, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)లితో కలిసి కీలక పాత్ర పోషించరని గుర్తు చేశారు. ప్రజాసేవ, సామాజిక సంక్షేమ కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తూ ప్రజల అభిమానాన్ని పొందారని కొనియాడారు. మాజీ ఎంపీ జన్మదినాన్ని మానసిక వికలాంగులు, ప్రత్యేక అవసరాలున్న చిన్నారుల మధ్య నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పాఠశాల నిర్వాహకులు సూత్రం బుచ్చి రాములు మాట్లాడుతూ, పాఠశాలలో జన్మదిన వేడుకలను నిర్వహించి విద్యార్థులకు ఆనందాన్ని పంచిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రత్యేక అవసరాలున్న పిల్లల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు వారికి సమాజం నుంచి మరింత ఆదరణ లభించేలా చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు చింతల కౌశిక్, శ్రీనివాస్, గురుకుంట్ల మధుకర్, మేకల రవీందర్, శివకుమార్, సన్నీ, సంపత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోడు పట్టాలపై క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలి: కలెక్టర్ దివాకర్ టీఎస్



**ఖమ్మం, జూలై 22 (తెలంగాణ వాణి):**
పోడు భూముల పట్టాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అధికారులను ఆదేశించారు. పోడు పట్టాలు, పర్యాటక అభివృద్ధి పనులపై సంబంధిత శాఖల అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. అటవీ హక్కుల చట్టం (=ాఖీ=) నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, అర్హత లేని పట్టాలపై గ్రామస్థాయిలో విచారణ జరిపి నివేదికలను త్వరగా సమర్పించాలని సూచించారు. అటవీ, రెవెన్యూ, గ్రామపంచాయతీ ప్రతినిధులతో కమిటీలు ఏర్పాటు చేసి పారదర్శకంగా విచారణ నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో పాలేరు, వైరా, బోనకల్, చింతకాని, ముత్తారం ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, పెండింగ్ అనుమతులు, శాఖల మధ్య సమన్వయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. నాణ్యత ప్రమాణాల్లో రాజీ పడకుండా పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఐటిడిఏ పీఓ రాహుల్, డీఎఫ్‌వో అనూజ్ అగర్వాల్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ



**అశ్వరావుపేట, జూలై 22 (తెలంగాణ వాణి)**
: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అశ్వరావుపేట, దమ్మపేట మండలాల ప్రైవేట్ రక్త పరీక్ష కేంద్రాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి, అన్ని ల్యాబ్‌లకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్, ఫైర్, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, పొల్యూషన్ సర్టిఫికెట్లు ఉండాలని సూచించారు. వైద్యుల సలహా మేరకే పరీక్షలు నిర్వహించాలని, డెంగీ, మలేరియా పాజిటివ్ కేసుల వివరాలను వెంటనే వైద్యశాఖకు తెలియజేయాలని ఆదేశించారు. ల్యాబ్‌లు ప్రభుత్వం నిర్దేశించిన రుసుములనే వసూలు చేయాలని, వైద్యశాఖ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సమావేశంలో వైద్యాధికారులు డాక్టర్ రాందాస్, డాక్టర్ నౌసిన్, ల్యాబ్ ఇన్‌చార్జ్‌లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సారపాక నుండి బూర్గంపాడు వెళ్లే రహదారికి మరమ్మత్తులు చేయించిన సర్పంచ్...

**బూర్గంపహాడ్ జూలై 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక నుండి బూర్గంపాడు వెళ్లే రహదారిలో వాహనదారులు రోడ్డు అస్తవ్యస్తంగా మారి ఇబ్బంది పడుతున్న విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న సారపాక గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ వెంటనే స్పందించి ప్రస్తుతానికి తాత్కాలిక మరమ్మతులు చేయించి వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది, ప్రమాదాలు జరగకుండా గుంతలను పూడ్చి వేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ గుగులోత్ శివరాం కిషోర్ నాయక్





మాట్లాడుతూ సారపాక పంచాయతీ పరిధిలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ప్రజల క్షేమమే నా ధ్యేయం అంటూ సారపాక అభివృద్ధి చేయుట విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సారపాక పంచాయతీ ఈవో గుగులోత్ రవికుమార్, ఉప సర్పంచ్ కన్నె దార రమేష్, బూర్గంపాడు మాజీ ఎంపీపీ ఎస్కె సైదులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్నారెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రెటరీ రహీం ఖాన్, పైడుపు నాయుడు, మరియు వాహనదారులు స్థానికులు పాల్గొన్నారు...

## రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా ఏన్కూరులో మోడీ దిష్టిబొమ్మ దహనం

**ఏన్కూరు: జూలై 22 ( తెలంగాణ వాణి)**
ఢిల్లీలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా ఈరోజు ఏన్కూరు మండలంలో ప్రధాన సెంటర్‌లో మండల కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారాన్ని నిరసిస్తూ ప్రధాని నివాసం వద్ద శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. అలాగే నిరసనలో పాల్గొన్న విద్యార్థులు, విద్యార్థినులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సహించబోదని, నీట్ పేపర్ లీకేజ్ వంటి విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో



మార్కెట్ చైర్మన్ లచ్చి రామ్ నాయక్, ధర్మారావు, కృష్ణ ప్రసాద్, ప్రభావతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేశ్వరరావు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుదురుపల్లి గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

**మహదేవపూర్, జూలై 22 (తెలంగాణ వాణి):**
మహదేవ్‌పూర్ సీఐ, ఎస్ఐ ఆధ్వర్యంలో కుదురుపల్లి గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, సుమారు 35 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన పోలీసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 8 వాహనదారులకు జరిమానాలు విధించారు. నంబర్ ప్లేట్ లేకుండా నడుపుతున్న ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు, చట్టాలను తప్పనిసరిగా పాటిస్తూ పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు.





## అభివృద్ధి పనులపై అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

**అశ్వరావుపేట, జూలై 22 (తెలంగాణ వాణి)**
: అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బుధవారం తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని శాఖల అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి త్వరితగతిన శాశ్వత పరిష్కారాలు చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ చిన్నారులకు

## పౌష్టికాహారం, యూనిఫాంల పంపిణీ





**అశ్వాపురం, జూలై 22 (తెలంగాణ వాణి):**
అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారులకు పౌష్టికాహారం, యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపసర్పంచ్ జామ ఖాదర్ బాబు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, యూనిఫాంలు చిన్నారుల ఆరోగ్య, విద్యాభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. వార్డు సభ్యుడు నేలపట్ల కోటి రాంరెడ్డి మాట్లాడుతూ, తల్లిదండ్రులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని చిన్నారులను ప్రతిరోజూ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ జామ ప్రభావతి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కన్నబోయిన నాగరాజు, ఏఎన్ఎం, అంగన్‌వాడీ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఐఐటీ మద్రాస్‌లో ఎం.టెక్ సీటు సాధించిన మోకాళ్ల భాను ప్రసాద్

**టేకులపల్లి, జూలై 22 (తెలంగాణ వాణి):**



టేకులపల్లికి చెందిన మోకాళ్ల శ్రీనివాసరావు--రాధ దంపతుల కుమారుడు మోకాళ్ల భాను ప్రసాద్ గేట్--2026లో ప్రతిభ కనబర్చి ఐఐటీ మద్రాస్లో ఎం.టెక్ (జజువీ) కోర్సులో ప్రవేశం పొందాడు. భాను ప్రసాద్ విజయం తన కృషి, పట్టుదలతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఫలితమని కుటుంబ సభ్యులు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుని సివిల్స్‌లో విజయం సాధించడంతో పాటు సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఎస్ ఐ ఆర్ 100% పూర్తి...



**ఇబ్రహీంపట్నం, జూలై 22 (తెలంగాణ వాణి విలేకరి)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కోజన్ కొత్తూరు గ్రామంలో ఎస్ఐఆర్ ఆన్లైన్ ప్రక్రియ 100% పూర్తి చేసుకున్న సందర్భంగా బి ఎల్ ఓ రజని ని గ్రామపంచాయతీ ఆవరణలో టి పిసిసి రాష్ట్ర నాయకులు జువ్వాడికృష్ణారావు, గ్రామ సర్పంచ్ చల్ల రక్షిత - పురుషోత్తం శాలువాతోసన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ బూస రాజేశ్వర్, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, వార్డు మెంబర్లు మధు, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

## 12.5 లక్షల విలువైన 105 మొబైల్ ఫోన్లు బాధితులకు అందజేత




**ఆదిలాబాద్, జూలై 22 (తెలంగాణ వాణి):**
ఆదిలాబాద్ జిల్లా పోలీసులు పోగొట్టుకున్న, చోరీకి గురైన 105 మొబైల్ ఫోన్లను (సుమారు రూ.12.5 లక్షల విలువ) బాధితులకు తిరిగి అందజేశారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ప్రత్యేక రికవరీ బృందం వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకుంది. గత ఏడాది కాలంలో ఈ బృందం 1,600కు పైగా మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిందని ఎస్పీ తెలిపారు. మొబైల్ పోగొట్టుకున్న వెంటనే జజు×= పోర్టల్లో నమోదు చేయడం లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. రైతు బజార్లు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు వంటి రద్దీ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. దొంగ మొబైల్ ఫోన్ల కొనుగోలు, విక్రయాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి. మౌనిక, డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, ప్రత్యేక రికవరీ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ కేంద్రాలపై డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ



**మంచిర్యాల, జూలై 22 (తెలంగాణ వాణి):**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ బుధవారం పలు వ్యాక్సినేషన్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. టీకా కార్యక్రమాలను నిర్ణీత సమయానికి నిర్వహించాలని, టీకా వివరాలను అదే రోజు యువిన్ పోర్టల్లో నమోదు చేయాలని ఆరోగ్య సిబ్బందికి ఆదేశించారు. వర్షాకాలంలో కీటకజనిత, నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ఇంటింటా సర్వేలు నిర్వహించి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై అవగాహన పెంచి అర్హులైన బాలికలకు టీకా అందించాలని, క్షయవ్యాధి కేసులను ముందుగానే గుర్తించి నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్‌తో పాటు ఆరోగ్య, ఆశా, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## నీట్ ప్రశ్నపత్రం లీకేజీపై కాంగ్రెస్ నిరసన



**రామకృష్ణాపూర్, జూలై 22 (తెలంగాణ వాణి):**
దేశ భవిష్యత్తుగా భావించే విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్‌రెడ్డి, రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ విమర్శించారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ, పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలు, అలాగే ఈ అంశంపై పార్లమెంట్‌లో చర్చ కోరిన ప్రతిపక్ష ఎంపీలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్‌లో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో అవినీతి రహిత, పారదర్శక పాలన అందిస్తామని, యువతకు విద్యా, ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యత కల్పిస్తామని హామీలు ఇచ్చిన భారతీయ జనతా పార్టీ, నేడు పరీక్షల విశ్వసనీయతను కాపాడటంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.కష్టపడి చదివి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రశ్నపత్రాల లీకేజీల కారణంగా తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీపై పార్లమెంట్‌లో చర్చ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు ప్రతిపక్ష ఎంపీలు డిమాండ్ చేస్తే, కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పకుండా ప్రతిపక్ష ఎంపీలను అడ్డుకోవడం, అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. దేశ ప్రజలకు, విద్యార్థులకు సమాధానం చెప్పాలని, పరీక్షల నిర్వహణపై నెలకొన్న అనుమానాలను వెంటనే నివృత్తి చేయాలని కోరారు. నీట్‌తో పాటు అన్ని పోటీ పరీక్షల్లో చోటుచేసుకున్న అవకతవకలపై సమగ్ర, పారదర్శక దర్యాప్తు జరిపించాలని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గుర్రం శ్రీనివాస్, భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్, పట్టణ మాజీ అధ్యక్షులు పల్లె రాజు,కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉట్నూర్‌లో 'వజ్రం ప్యూర్ ఫైర్' శుద్ధ జల కేంద్రం ప్రారంభం



**ఉట్నూర్, జూలై 22 (తెలంగాణ వాణి):**
ఉట్నూర్ మండలం శాంతినగర్‌లో నంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'వజ్రం ప్యూర్ ఫైర్' శుద్ధ జల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఇటువంటి శుద్ధ జల కేంద్రాలు ఎంతో ఉపయోగకరమన్నారు. స్మార్ట్ కార్డుల ద్వారా 20 లీటర్ల క్యాన్లలో రక్షిత తాగునీరు అందుబాటులో ఉంటుందని తెలిపారు. వర్షాకాలంలో డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ ఈ శుద్ధ జల కేంద్రాన్ని దీర్ఘకాలం ప్రజలకు ఉపయోగపడేలా స్థానికులు, అధికారులు బాధ్యతతో నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్పీ ఋత్విక్ సాయి కోటే, ఎంపీడీఓ రాయిస్‌ఉద్దీన్, నంది ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సరిహద్దు భద్రతపై మరింత అప్రమత్తంగా ఉండాలి

**తానూర్ పోలీస్‌స్టేషన్ తనిఖీలో ఎస్పీ జానకి షర్మిల ఆదేశం**

**నిర్మల్ - తానూర్: జూన్ 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో నేరాల నియంత్రణకు మరింత అప్రమత్తంగా పనిచేయాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పోలీసు అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం--2026లో భాగంగా తానూర్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఆమెవార్షిక తనిఖీ నిర్వహించి స్టేషన్ పరిపాలన, శాంతిభద్రతలు, దర్యాప్తు, కమ్యూనిటీ పోలీసింగ్,బీట్ వ్యవస్థ,సీసీ కెమెరాల పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా తానూర్ పాఠశాల విద్యార్థులతో కలిసి సుమారు 300 మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతేనని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని విద్యార్థులకు సూచించారు.సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద వాహన తనిఖీలను మరింత కట్టుదిట్టం చేసి అక్రమ మద్యం, గంజాయి,మాదకద్రవ్యాలు, పశువుల అక్రమ




రవాణాను అరికట్టాలని ఆదేశించారు. మహారాష్ట్ర పోలీసులతో సమన్వయాన్ని పెంపొందిస్తూ అంతర్‌రాష్ట్ర నేరస్థుల కదలికలపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతతో పాటు సైబర్ నేరాల నివారణకు ప్రాధాన్యం



ఇవ్వాలని,ఆధునిక సాంకేతికతతో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి నేరస్థులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేసి గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలను భాగస్వాములను చేయాలని ఎస్పీ పేర్కొన్నారు.

## ప్రజాస్వామ్య అవగాహనకు మాక్ ఎన్నికలు దోహదం

**ఆల్ఫోర్స్ ఛైర్మన్ డా.వి. నరేందర్ రెడ్డి**

**నిర్మల్ - భైంసా: జూన్ 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు కీలక పాత్ర పోషిస్తాయని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల ఛైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో నిర్వహించిన మాక్ ఎన్నికల్లో విద్యార్థులు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.పాఠశాలలోని తేజస్,సరస్, ధ్రువ,లక్ష్య హౌస్‌లకు బాలురు, బాలికల విభాగాల్లో కెప్టెన్లు,వైస్ కెప్టెన్లను





ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థులకు ఛైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి విజయ పతకాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఎన్నికల ప్రక్రియను పరిచయం చేయడం ద్వారా నాయకత్వ లక్షణాలు,బాధ్యతాయుతమైన ఆలోచన,ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందుతాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యల పట్ల పోలీసులకు ఫిర్యాధు



**మందమర్రి జులై 22 (తెలంగాణ వాణి )**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బి ఆర్ ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం మందమర్రి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.అనంతరం యూత్ కాంగ్రెస్ చెన్నూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నీరటి వెంకటేష్, మందమర్రి మండల ఉపాధ్యక్షులు మాయ తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు ముదారపు శేఖర్ లు మాట్లాడుతూ.ఇంటికొక ఉద్యోగం కల్పిస్తామని వాగ్దానం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులను మోసం చేసిందని, వారి కుటుంబ సభ్యులకు మాత్రం కొలువులు ఇచ్చారని అన్నారు.పదవ తరగతి పరీక్ష పత్రాలను లీక్ చేసిన చరిత్ర బి ఆర్ ఎస్ ప్రభుత్వానిదని,.నిరుద్యోగ భృతి కల్పిస్తామన్న గత ప్రభుత్వ హామీ నీటి మూటగానే మిగిలిపోయిందని అ న్నారు.అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగ యువతను విస్మరించిన బి ఆర్ ఎస్ పార్టీ నేడు అధికారం పోయాక నిరుద్యోగుల పట్ల కపట ప్రేమను చూపిస్తూ తమ పెయిడ్ ఆర్టిస్టుల ద్వారా ప్రభుత్వాన్ని బదనం చేసే కుట్రలు చేస్తున్నారని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కానీ, ప్రభుత్వంపై కానీ ఇష్టానుసారం మాట్లాడితే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు జావీద్ ఖాన్, చిప్పకుర్తి శశిధర్, ఓరుగంటి సురేందర్, వడ్లూరి సునీల్, రాజేష్, శ్రావణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఐటి విద్యార్థులకు ఉపాధి కల్పన లక్ష్యంగా నాణ్యమైన విద్యాబోధన సాగాలి

- నైపుణ్యాల పెంపుతో అంతర్జాతీయ స్థాయి ఉద్యోగ అవకాశాలపై దృష్టి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్, జూలై 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఐఐఐటి విద్యార్థులు విద్య పూర్తిచేసి బయటకు వెళ్లే నాటికే మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందేలా నైపుణ్యాభివృద్ధి ఆధారిత విద్యాబోధన చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ బాసర ఐఐఐటి క్యాంపస్‌ను సందర్శించి, విశ్వవిద్యాలయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, పరిశ్రమలకు అవసరమైన సామర్థ్యాలను పెంపొందించేలా విద్యా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఆధునిక సాంకేతికతను సమర్థంగా వినియోగించి, విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ సంస్థల్లో ఉద్యోగాలకు పోటీపడే స్థాయికి తీర్చిదిద్దాలని తెలిపారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల సమస్యలు ఏవైనా దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచించారు. అలాగే అధ్యాపకులు, ఉద్యోగులు, సిబ్బందికి కూడా మెరుగైన పని వాతావరణం, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. క్యాంపస్‌లో నిరంతర విద్యుత్ సరఫరా, సురక్షితమైన తాగునీరు,



నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అకాడమిక్, డిజిటల్, క్రీడా సదుపాయాల విస్తరణతో పాటు విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. క్యాంపస్‌కు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని కలెక్టర్ ఇచ్చారు.అనంతరం బాసరలో ప్రతిపాదిత నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఐఐఐటి ఉపకులపతి గోవర్ధన్, ఓఎస్డీ మురళీ దర్శన్, తహసీల్దార్ పవన్ చంద్ర, విశ్వవిద్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆషాఢ బోనాల వేడుకల్లో మారెమ్మ తల్లికి ఘనంగా బోనాల సమర్పణ

**జమ్మికుంట, జూలై 22, (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మాసినపల్లి గ్రామంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని కుమ్మరి కులస్తులు తమ కులదైవమైన మారెమ్మ తల్లికి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంలో మార్మోగగా మహిళలు, పురుషులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ బోనాల పండుగ సందర్భంగా సంప్రదాయ దుస్తుల్లో బోనాలు ఎత్తుకున్న భక్తులు డప్పు చప్పుళ్లు, భక్తి గీతాలు, "జై మారెమ్మ" నినాదాల నడుమ ఊరేగింపుగా మారెమ్మ తల్లి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.మొక్కులు పెట్టుకున్న భక్తులు తమ కోరికలు నెరవేరిన



సందర్భంగా సంప్రదాయం ప్రకారం కోడి పిల్లలు, మేకపోతులతో అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ ప్రజలకు సుఖశాంతులు, సమృద్ధిగా వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమాన్ని గ్రామ కుమ్మరి కుల పెద్ద పాల్గొన్నారు .

## పట్టణంలో పశువులను వదిలితే చర్యలు

**రామకృష్ణాపూర్, జూలై 22 (తెలంగాణ వాణి):**



పట్టణంలోని రహదారులు, ప్రధాన మార్గాల్లో పశువులను విచ్చలవిడిగా వదలడం వల్ల పాదచారులు, వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని క్యాతనపల్లి పురపాలక సంఘం కమిషనర్ మురళీకృష్ణ తెలిపారు. పశువుల యజమానులు ఈ ప్రకటన వెలువడిన మూడు రోజుల్లోగా ఆవులు, గేదెలను తమ ఇళ్ల ఆవరణలోనే ఉంచుకోవాలని సూచించారు. లేనిపక్షంలో పట్టణంలో సంచరిస్తున్న పశువులను పురపాలక సంఘం ఆధ్వ ర్యంలో గోశాలలకు తరలిస్తామని హెచ్చరించారు. ప్రజల భద్ర ్త దృష్ట్యా పశువుల యజమానులు సహకరించాలని కోరారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన సంపత్ గౌడ్



**నాగిరెడ్డిపేట మండలం జులై 22:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలం లోని నాగిరెడ్డిపేట గ్రామానికి చెందిన చోటే జానీ మియా ఇటీవల మరణించడం జరిగింది. అలాగే గోపాల్పేట గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ ఇంకా గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాలను తెలుసుకున్న కామారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షులు సంపత్ గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శిం చారు . వారికి మనోధైర్యాన్ని ఇచ్చి , జానీ మియా కు , వెంకట్ గౌడుకు సంతాపం తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా బాగా రెడ్డి , మాజీ ఎంపిటిసి బాలయ్య , టిఆర్ఎస్ నాయకులు ,టిఆర్ఎస్ కార్యకర్తలు , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .

## ఎంపీవో ఆధ్వర్యంలో రివ్యూ మీటింగ్



**నాగిరెడ్డిపేట మండలం జూలై 22:( తెలంగాణ వాణి ప్రతినిధి )**
నాగిరెడ్డిపేట మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం రోజున వీక్లీ రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు . ఈ రివ్యూ సమావేశంలో భాగంగా మండలంలోని మరణ వివరాలను గ్రామాల వారీగా పూర్తి వివరాలను సేకరించి ఇవ్వాలని ఎంపీవో సూచించారు . అలాగే గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల వివరాలను నమోదు చేసుకొని, ఎంపీడీవో కార్యాలయం సమర్పించాలని తెలిపారు . సమగ్ర గ్రామీణాభివృద్ధి ప్రణాళికను గ్రామాలు వారిగా పూర్తి చేసుకుని మండలాల వారీగా పూర్తిచేసేలా ప్రణాళికలు వేసుకోవడానికి అనువైనదిగా ఉంటుందని తెలిపారు . అలాగే గ్రామాలలో సేకరిస్తున్న తడి చెత్త పొడి చెత్త వివరాలపై చర్చించడం జరిగిందని ఎంపీవో తెలిపారు . ప్రస్తుతం గ్రామ కార్యదర్శులకు సమావేశం ఏర్పాటుచేసి సూచనలు ఇవ్వగా , త్వరలో గ్రామాల సర్పంచులతో , గ్రామ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి సమగ్రమైన తడి చెత్త పొడి చెత్త సేకరణ సమాచారంపై చర్చించేలా సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## నాచారం ఎస్ఐ ఫ్రాన్సిస్‌కు రివార్డు

నాచారం : విధి నిర్వహణలో అంకితభావంతో అత్యుత్తమంగా సేవలందించినందుకు నాచారం ఎస్ఐ ఫ్రాన్సిస్‌కు రివార్డు దక్కింది. ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలు అందించడంతో పాటు, విధి నిర్వహణలో చూపిన ప్రతిభను గుర్తించి పోలీసు అధికారులు ప్రోత్సాహకంగా రివార్డులు అందజేస్తారు. దీనిలో భాగంగా నాచారం పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్ఐ ఫ్రాన్సిస్‌కు 2026 సంవత్సరంలో విధులపరంగా అత్యుత్తమ సేవలందించినందుకు మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్, ఐపీఎస్ అధికారి సుమతి ప్రశంసాపత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె చేతుల మీదుగా రివార్డును అందజేశారు. రివార్డు అందుకున్న నాచారం ఎస్ఐ ఫ్రాన్సిస్‌ను సీఐ ధనుంజయ్, ఇతర ఎస్ఐలు, అభినందించారు.

## ఉపాధ్యాయులకు ముగిసిన మూడు రోజుల శిక్షణ



**పటాన్ చెరు, జూలై 22 (తెలంగాణ వాణి):**
పటాన్ చెరు మండలంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు మూడు రోజుల పాటు నిర్వహించిన తొలి విడత వృత్త్యంతర శిక్షణ బుధవారం విజయవంతంగా ముగిసింది. పట్టణం లోని బాలుర ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ శిక్షణలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకాడమిక్ ప్రాధాన్యతలు, కనీస అభ్యసన సామర్థ్యాల సాధన, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన, విద్యార్థి కేంద్రిత అభ్యసన విధానాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ మాట్లాడుతూ, శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలని సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ కృష్ణ మోహన్ రావ్ మాట్లాడుతూ తెలుగు, ఆంగ్లం, గణిత బోధనలో విద్యార్థి కేంద్రిత పద్ధతులను అనుసరించి కనీస అభ్యసన సామర్థ్యాల సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్‌లు జ్యోతి, దేవదాస్, తదితరులతో పాటు మండలం లోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధర్మారం కేజీబీవీ పాఠశాలకు యూనిఫామ్స్ అందజేత



**ధర్మారం, జులై 22 (తెలంగాణ వాణి )**
తెలంగాణలోని కేజీబీవీ పాఠశాలలు ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థులకు రెండు జతల కొత్త యూనిఫామ్స్, స్టూడెంట్ కిట్లను ఆగస్టు 15 కల్లా పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాటు చేస్తోంది. ఇందులో ఫస్ట్ ఫెర్ , సెకండ్ ఫేర్‌లో భాగంగా ధర్మారం మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల పాఠశాలకు యూనిఫామ్స్ అందించడం జరిగిందని ఏపీఎం పోచం తెలిపారు. మిగతా పాఠశాలలకు త్వరలో విద్యార్థులందరికీ రెండు జతల యూనిఫామ్స్ అందజేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి స్వామి, కేజీబీవీ పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపల్ శోభ, టీచింగ్ కాంట్రాక్టర్ తోట లావణ్య, సుంచు స్వప్న, ఎల్మదాసరి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు: మున్సిపల్ కమిషనర్ హెచ్చరిక



**జమ్మికుంట, జూలై 22 (తెలంగాణ వాణి):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని మున్సిపల్ కమిషనర్ జి. మల్లికార్జున స్వామి వ్యాపారులను హెచ్చరించారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు వినియోగిస్తే రూ. 1,000 నుంచి రూ. 2,000 వరకు జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో హోటళ్లు, టీ స్టాళ్లు, టిఫిన్ సెంటర్లు, బజ్జీ, తోపుడు బండ్ల నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆహార పదార్థాలను ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు, కవర్లలో కాకుండా పర్యావరణహిత ప్రత్యామ్నాయాల్లో అందించాలని సూచించారు. అలాగే రహదారులపై ఆక్రమణలు చేయకుండా మున్సిపాలిటీ కేటాయించిన ప్రదేశాల్లోనే వ్యాపారాలు నిర్వహించాలని ఆదేశించారు. వ్యాపారులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి వినియోగదారులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని కమిషనర్ సూచించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఐ. రమేష్, మున్సిపల్ సిబ్బంది, వ్యాపారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వీరమ్మ బోనాలు

### తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ - తాటిపర్తి జీవన్ రెడ్డి

**జగిత్యాల: జూలై 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావి చౌరస్తాలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వీరమ్మ బోనాల మహోత్సవంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే అత్యంత ప్రాచీనమైన జానపద ఆధ్యాత్మిక పండుగ అని అన్నారు. ఆడపడుచులు కుండపై వేపాకులు, పసుపు, కుంకుమతో అలంకరించి దీపం వెలిగించి తలపై బోనం ఎత్తుకుని ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించడం ఈ పండుగ విశిష్టత అని తెలిపారు. కుటుంబ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పంటల సమృద్ధి కోసం భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లిస్తారని, అమ్మవారి ఆశీస్సులు యావత్ సమాజంపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గయ్య, రమేష్ రావు, శంకర్, రజనీకాంత్, పవన్ రవి, నక్క జీవన్, జీవన్ గౌడ్‌తో పాటు రజక సంఘం అధ్యక్షుడు పోశాలు, శ్రీనివాస్, రమేశ్, నారాయణ, శ్రీను, గణేశ్, పరమేశ్, హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ కాంగ్రెస్ ధర్నా

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి: కొల్కురి నరసింహారెడ్డి

**పటాన్‌చెరు, జూలై 22 (తెలంగాణ వాణి):**
పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంకా గాంధీల అరెస్టును నిరసిస్తూ, నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా ఐఎన్‌టీయూసీ, పటాన్ చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొల్కురి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పటాన్ చెరు జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు మద్దతుగా శాంతియుత నిరసన చేపట్టిన రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.



నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత స్వీకరించి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కోరారు. ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ పీసీసీ కార్యదర్శి మతీన్, కాంగ్రెస్ నాయకులు సాయిలు ముదిరాజ్, రవి ముదిరాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్ సింగ్, అక్షిత్, శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ నాయకులు రతన్ సింగ్, వినోద్, పవన్ సింగ్, మహిళా కాంగ్రెస్ నాయకులు జ్యోతి, కల్పన, ప్రభావతి, రాణి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మునగ పంటలో సమగ్ర పోషక యాజమాన్య (ఐఎన్ఎం ) క్షేత్ర ప్రదర్శన నిర్వహణ



**రాయికోడ్ :జులై 22(తెలంగాణ వాణి ప్రతినిధి )**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం నాడు మునగ పంటలో సమగ్ర పోషక యాజమాన్య (ఇంటిగ్రేటెడ్ న్యూట్రింట్ మేనేజ్మెంట్ – ఐఎన్ఎం ) అంశంపై క్షేత్ర ప్రదర్శన (డెమోన్‌స్ట్రేషన్ ) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ ) రాయికోడ్, వ్యవసాయ సాంకేతిక నిర్వాహకులు (ఎటిఎం) రమేష్, సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ ) నిఖిలేష్ పాల్గొని రైతులకు మునగ పంటలో శాస్త్రీయ సాగు పద్ధతులు మరియు సమతుల్య పోషక నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, మునగ పంటలో అధిక దిగుబడులు మరియు నాణ్యమైన ఉత్పత్తి సాధించాలంటే సేంద్రియ ఎరువులు, రసాయన ఎరువులు మరియు సూక్ష్మ పోషకాలను సమతుల్యంగా వినియోగించడం అత్యంత అవసరమని తెలిపారు. నేల పరీక్ష ఆధారంగా ఎరువులను వినియోగించడం ద్వారా ఎరువుల ఖర్చు తగ్గడంతో పాటు నేల సారవంతత పెరిగి, మొక్కల ఎదుగుదల మెరుగుపడుతుందని వివరించారు. అలాగే పశువుల ఎరువు, వర్మీ కంపోస్ట్, వేపపిండి వంటి సేంద్రియ ఎరువులను వినియోగించడంతో పాటు, అవసరమైన మోతాదులో నత్రజని (ఎన్ ), భాస్వరం (పి ), పొటాష్ (కే ) మరియు సూక్ష్మ పోషకాలను దశలవారీగా అందించడం వల్ల పుష్పాలు, కాయల ఏర్పాటు మెరుగై అధిక దిగుబడి పొందవచ్చని రైతులకు సూచించారు. అంతేకాకుండా మట్టి తేమ సంరక్షణ, కలుపు నియంత్రణ, సకాలంలో నీటి యాజమాన్యం, తెగుళ్ల మరియు పురుగుల సమగ్ర యాజమాన్య పద్ధతులు (ఐపియం ) పాటించడం ద్వారా మునగ సాగును మరింత లాభదాయకంగా మార్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లంపల్లి గ్రామ రైతులు పాల్గొని, మునగ పంటలో సమగ్ర పోషక యాజమాన్యంపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు..

## ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

### -- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల: జూలై 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలో కొనసాగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా గుల్లపేట గ్రామంలో గ్రామపంచాయతీ భవనం నిర్మాణ పనులను, అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల పనులను తనిఖీ చేశారు. భవన నిర్మాణంలో నిర్దేశిత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేలా అన్ని సౌకర్యాలతో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం లక్ష్మీపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న పల్లె దవాఖాన నూతన భవనం, వీవో భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పల్లె దవాఖాన భవన నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, మహిళా సంఘాల



కార్యకలాపాలకు ఉపయోగపడే వీవో భవనాలను అన్ని మౌలిక వసతులతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మిస్తున్న ప్రతి ప్రభుత్వ భవనం దీర్ఘకాలం ఉపయోగపడేలా నిర్మించాలని, పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ షాదాబ్ హాకీం, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## రాహుల్ అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ ఆందోళన



**జగిత్యాల: జూలై 22:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ టీపీసీసీ పిలుపు మేరకు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. జగిత్యాల తహసీల్ చౌరస్తాలో జరిగిన ఈ శాంతియుత నిరసనలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ దొండగుల దినేశ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అడ్లూరి నందయ్యతో పాటు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిరసన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మలను ప్రదర్శిస్తూ ఆందోళన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో తహసీల్ చౌరస్తా మార్మోగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాహుల్ గాంధీ అరెస్టును తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య హక్కులను కేంద్ర ప్రభుత్వం అణచివేస్తోందని ఆరోపించారు. రాజకీయ ప్రత్యర్థులపై కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఇలాంటి ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటాలను కొనసాగిస్తామని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు.

# రీ-సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలి

### -- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత

**జగిత్యాల: జూలై 22 (తెలంగాణ వాణి ప్రతినిధి )**
జిల్లాలో భూముల రీ-సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పారదర్శకంగా నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం గొల్లపెల్లి మండలం భీంరాజుపల్లి, ఎండపెల్లి మండలం సూరారం గ్రామాల్లో నిర్వహించిన భూముల రీ-సర్వే అవగాహన సదస్సు (గ్రామసభ)లో ఆమె పాల్గొని మాట్లాడారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు వెల్లడిస్తామని పేర్కొన్నారు. గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ-సర్వే నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మొదట గ్రామ సరిహద్దులను లైసెన్స్‌డ్ సర్వేయర్లు, మండల సర్వేయర్లు కలిసి గుర్తిస్తారని, అనంతరం ప్రతి రైతు భూమిని విడివిడిగా రీ-సర్వే చేస్తారని వివరించారు. జగిత్యాల జిల్లాలో తొలి విడతగా 70 గ్రామాల్లో రీ-సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల రూరల్, జూలై 22 (తెలంగాణ వాణి):**
జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ధర్మారం గ్రామానికి చెందిన వెల్మల గంగాధర్ తండ్రి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు బుధవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కొంతం రాజం, ధర్మారం గ్రామ సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో.. జాతీయ జెండా ఆమోద దినోత్సవ వేడుకలు



**ధర్మారం, జులై 22 (తెలంగాణ వాణి )**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతపండు నర్సింగం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆమోద దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చెట్లు నాటి.. ప్రయాణ ప్రాంగణంలోని 100 మందికి షుగర్ పరీక్షలు చేసి 20 మందికి వ్యాధి నిర్ధారణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైక్రో క్యాబినెట్ సభ్యులు తన్నీరు రాజేందర్, జెసి తలమక్కి రవీందర్ శెట్టి, జి.ఎం.టి సపోర్ట్ మెంబర్ పి మునీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కట్ట రమేష్, ట్రెజరర్ కడారి కుమార్, విపి వన్ బోట్ల లక్ష్మి నరసయ్య, ఫాస్ట్ ప్రెసిడెంట్ ఇప్ప మల్లేశం, ఫాస్ట్ సెక్రెటరీ బూతగడ్డ రవి, అక్కెనపల్లి చంద్రయ్య, తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై లాఠీచార్జ్ ఖండనీయం

### పద్మా దేవేందర్‌రెడ్డి

**మెదక్, జూలై 22 (తెలంగాణ వాణి)**



ఢిల్లీలో తమ డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు .ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును అణచివేయడం సరికాదని, ప్రభుత్వం బలప్రయోగానికి బదులుగా విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఆమె అన్నారు. నీట్ పేపర్ లీకేజీ అంశంపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ నిర్వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆందోళనపై స్వతంత్ర విచారణ జరిపి, నీట్ లీకేజీ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు.

## ఎంపీడీవో ఆధ్వర్యంలో సర్పంచ్‌లకు కార్యదర్శులకు సమావేశం



**ఇబ్రహీంపట్నం జులై 22 (తెలంగాణ వాణి విలేకరి)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయం ఇబ్రహీంపట్నం మండలంలో ఎంపీడీవో చిప్ప గణేష్ ఆధ్వర్యంలో సర్పంచులకు పంచాయతీ సెక్రెటరీ లకు సమావేశము నిర్వహించారు సమావేశంలో జలసిరి సంబంధించిన పనులు ప్రతి గ్రామంలో 10 ఫారం పాండ్స్ 2 పెర్కులేషన్ ట్యాంకులు ప్రతి గ్రామ పంచాయతీకి 250 చొప్పున వ్యక్తిగత ఇంకుడు గుంతలు కమ్యూనిటీ ఇంకుడు గుంతలు బోర్వెల్ రీఛార్జి పనులు చేపట్టాలని అన్నారు. ఈ సంవత్సరం టార్గెట్ పరంగా ప్రతి గ్రామంలో అవెన్యూ ప్లాంటేషన్ కమ్యూనిటీ ప్లాంటేషన్ పనులు చేపట్టాలని అన్నారు. ముఖ్యముగా ఎల్నినో ప్రభావం వలన వర్షపాతం తక్కువ ఉన్నందున జలసిరి సంబంధించిన పనులు చేపట్టాలని తెలిపారు. గ్రామాలలో శానిటేషన్ పనులు ప్రజలు ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా చేపట్టవలసిన అంశములపై సూచనలు చేశారు. గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించడం ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించడం16వ ఆర్థిక సంఘం సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయవలసినదిగా తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఏ0పీఓ పిఆర్ఏఈ పంచాయతీ కార్యదర్శులు వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## వర్షాకాల వ్యాధులపై అవగాహన కరపత్రం ఆవిష్కరణ



**హైదరాబాద్/శేరిలింగంపల్లి, జూలై 22 (తెలంగాణ వాణి):**
వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నివారణపై ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన కరపత్రాన్ని కొండాపూర్‌లోని రంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ సుధాకర్ బండారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, అతిసారం వంటి వ్యాధుల నివారణకు పరిసరాల పరిశుభ్రత, కాచి చల్లార్చిన నీరు తాగడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, వర్షపు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరమని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ విజయకుమారి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తాటిచర్ల వరలక్ష్మి, జి.వి.రావు, పాలం శ్రీను, కొక్కుల జనార్దన్, విష్ణుప్రసాద్, అనూష తదితరులు పాల్గొన్నారు.

## ఇస్నాపూర్‌లో యువకుడి ఆత్మహత్య

**పటాన్‌చెరు, జూలై 22 (తెలంగాణ వాణి):**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్నాపూర్‌లో బీహార్‌కు చెందిన అంకిత్ కుమార్ (22) తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, అంకిత్ కుమార్‌పై ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన హత్య కేసు విచారణ కొనసాగుతోంది. ఆ కేసులో శిక్ష పడుతుందనే భయం, న్యాయవాది ఫీజు చెల్లించలేని ఆర్థిక ఇబ్బందుల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై ఈ నెల 21న ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. మృతుడి తల్లి కిరణ్ దేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

## కరీంనగర్ ఎంపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత..
## కాంగ్రెస్--బీజేపీ శ్రేణుల మధ్య ఘర్షణ



**తిమ్మాపూర్, జూలై 22 (తెలంగాణ వాణి):**
నీట్ పరీక్ష పత్రాల లీకేజీపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు కరీంనగర్‌లో చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. గాంధీ విగ్రహం వద్ద నిరసన అనంతరం కాంగ్రెస్ నాయకులు ఎంపీ బండి సంజయ్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించగా, బీజేపీ శ్రేణులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తోపులాట, వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. అనంతరం ఆందోళనకు యత్నించిన పలువురు కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, ఒడితల ప్రణవ్, వెలిచాల రాజేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోంది

### జువ్వాడి కృష్ణారావు



**ఇబ్రహీంపట్నం, జూలై 22 (తెలంగాణ వాణి):**
కేంద్ర ప్రభుత్వం దేశ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతోందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఆరోపించారు. టీపీసీసీ పిలుపు మేరకు ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందన్నారు. ఈ అంశంపై ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడాన్ని ఖండించారు. నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, డబ్బా రాజేశ్వర్, దేవేందర్, పలువురు సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రచ్చపల్లి పాఠశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు

**ధర్మారం, జూలై 22 (తెలంగాణ వాణి):**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేసే ఉద్దేశంతో రచ్చపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సముద్రాల వంశీ మోహనాచార్యులు బోనాల పండుగ విశిష్టత, బోనం ప్రాముఖ్యత, వేపాకు ఆయుర్వేద విలువలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు పోతరాజుల వేషధారణలో ఆకట్టుకోగా, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపత్, లక్ష్మణ్, సౌమ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ తాళ్లపల్లి ప్రమీల, సర్పంచ్ సూర రజిత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# జీరో యాక్సిడెంట్ జోన్‌గా తీర్చి దిద్దాలన్నమెదక్ జిల్లా కలెక్టర్

**ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యం**

**మెదక్ జిల్లా జూలై 22: (తెలంగాణ వాణి ప్రతినిధి)**
బుధవారం, రోజునజిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, ఆర్ అండ్ బి ఈ.ఈ శంకర్, ఆర్ అండ్ బి , పోలీస్ ,నేషనల్ హైవే తో కలిసి జిల్లా కలెక్టర్ లి రహదారి భద్రతపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌లి మాట్లాడుతూ.. మెదక్ ను జీరో యాక్సిడెంట్ జోన్ గా తీర్చిదిద్దాలని ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా రోడ్డు భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. జాతీయ రహదారులపై భద్రతా చర్యలు, ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యం అని చెప్పారు ప్రజల ప్రాణ రక్షణ ధ్యేయంగా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని జాతీయ రహదారులపై రోడ్డు భద్రతను మెరుగుపరచడం, ప్రమాదాలను నివారించడం కోసం అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవేస్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను పార్క్ చేయడం, పెట్రోలింగ్ వాహనాల ద్వారా విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం, నేషనల్ హైవేస్ లలో అక్రమంగా స్థలాలను ఆక్రమించి నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి నిర్మాణాలు గానీ, ఫ్లెక్సీలు వేయడం గానీ చేసినట్లయితే నోటీసులు జారీ చేస్తూ కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హైవేస్ ల వద్ద పెట్రోల్ బంకులకు గాని, షాపులకు గాని




లైసెన్సులు జారీ చేయు విషయంలో నిబంధనలను పాటించాలన్నారు. నేషనల్ హైవే టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని, ప్రమాదాల నివారణకు అవసరమైన శాశ్వత చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే రోడ్డు భద్రతా ప్రమాణాల్లో భాగంగా బ్లాక్ స్పాట్స్ గుర్తించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు, లైటింగ్, బారికేడ్లు, రేడియం స్టిక్కర్స్, స్పీడ్ కంట్రోలింగ్ సంబంధిత విషయాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఉండేలా ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ వద్ద భద్రతా ప్రమాణాలను మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. అదే విధంగా వడియారం ప్రాంతంలో రహదారి భద్రతకు సంబంధించిన సమస్యలను పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రామాయంపేట జంక్షన్లో రోడ్డు భద్రతపై ప్రత్యేక నిబంధనలతో పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు ప్రజలు సాఫీగా ప్రయాణం సాఫీగా సాగే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ×=జ (×అఃఋఖఅ =శ్రీఃం జశీఅస్త్రతీవంం) నిబంధనల ప్రకారం, జిల్లాలోని అన్ని పాఠశాలల సమీపంలో వేగ నియంత్రికలు, హెచ్చరిక బోర్డులు, అవసరమైన రోడ్డు భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, పాదచారుల భద్రత, వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి, త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని జాతీయ రహదారి- పరిధిలో నిర్వహించిన సంయుక్త తనిఖీలో రహదారి వెంట రోడ్డు భద్రతా సూచికలు (౧ాఅస్త్రుఖుస్త్రవం), పేవ్‌మెంట్ మార్కింగ్స్, డిలినేటర్లు, హజార్డ్ మార్కర్లు, మీడియన్ బ్యారియర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. , డబుల్ ఆర్మ్ స్ట్రీట్ లైటింగ్, అదనపు రోడ్ స్టడ్స్, రంబుల్ స్ట్రిప్స్, పేవ్‌మెంట్ మార్కింగ్స్, ఇతర రహదారి భద్రతా మెరుగుదల పనులు ఇప్పటికే పలు గుర్తించిన ప్రాంతాల్లో పురోగతిలో ఉన్నాయని వివరించారు. ఈ చర్యల ద్వారా ఎన్‌హెచ్-163 మార్గంలో ప్రయాణించే ప్రజలకు మరింత సురక్షితమైన ప్రయాణ వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు ."రోడ్డు భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యంగా అవసరమైన అన్ని చర్యలను సమన్వయంతో అమలు చేస్తున్నాం" అని తెలిపారు. ఈ సమావేశంలో ఇంచార్జి ఆర్‌డబీ ఈఈ శంకర్ నేషనల్ హైవేస్ అధికారులు, పోలీసు అధికారులు, పాల్గొన్నారు.

## గోల్డెన్ అవర్'తోనే ప్రాణాపాయం నుంచి రక్షణ: అవగాహన సదస్సు

**తిమ్మాపూర్, జూలై 22 (తెలంగాణ వాణి):**
ప్రపంచ మెదడు దినోత్సవాన్ని పురస్కరించుకుని వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కరీంనగర్ బస్ స్టేషన్‌లో మెదడు ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు.»»Brain Health Access for Allµµ అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలు, నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్ట్రోక్ వచ్చిన మొదటి గంటను లి'గోల్డెన్ అవర్'లిగా పరిగణిస్తారని, ఆ సమయంలో న్యూరాలజిస్టును సంప్రదిస్తే ప్రాణాపాయం నుంచి రక్షించడంతో పాటు పక్షవాత ప్రభావాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా రక్తపోటు, మధుమేహ పరీక్షలను ఉచితంగా నిర్వహించి, ఆరోగ్యకరమైన జీవనశైలిపై సూచనలు చేశారు. కార్యక్రమంలో వాగేశ్వరి విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డాక్టర్




డి. శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ఎన్. సాయి చరణ్, లయన్స్ క్లబ్ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ప్రైవేట్ పాఠశాలల ఫీజులు, పుస్తకాల ధరలపై తల్లిదండ్రుల ఆందోళన

**తిమ్మాపూర్, జూలై 22 (తెలంగాణ వాణి):**
కరీంనగర్‌లోని పలు ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు, పాఠ్యపుస్తకాల ధరలతో తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాణ్యమైన విద్య పేరుతో ఫీజులతో పాటు పుస్తకాల కొనుగోలులో కూడా అదనపు ఖర్చులు భరించాల్సి వస్తోందని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రుల ఆరోపణల ప్రకారం, కొన్ని పాఠశాలలు నిర్దేశించిన బుక్‌స్టాల్స్‌లోనే పాఠ్యపుస్తకాలు కొనుగోలు చేయాలని సూచిస్తున్నాయి. దీంతో మార్కెట్ ధరల కంటే ఎక్కువ మొత్తాన్ని చెల్లించాల్సి వస్తోందని వారు చెబుతున్నారు. ముఖ్యంగా నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థుల పుస్తకాలతో పాటు రోబోటిక్స్, ఐఐటీ ఫౌండేషన్ వంటి అదనపు కోర్సుల పుస్తకాల పేరుతో కూడా భారీ మొత్తాలు వసూలు చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ఈ అంశంపై



విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేసి, నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు లేదా పుస్తకాల ధరలు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# భారతదేశంపై అమెరికా ఆధిపత్యం నశించాలి

- **అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలి.**
- **తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బద్దిపడగ కృష్ణారెడ్డి.**

**కొమురవెల్లి జూలై 22(తెలంగాణ వాణి ప్రతినిధి)**
మన దేశంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులకు నష్టం చేసే అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని బుధవారం రోజున కొమురవెల్లి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేసి నిరసన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం (ఎఐకెఎస్)సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బద్దిపడగ కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి ఇక్కడ రైతన్ననికి నష్టం చేసే స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మన దేశంపై అనేక ఆంక్షలు విధిస్తూ పన్నులు విధిస్తూ మన దేశ సంపదని కొల్లగొట్టాలని చూస్తున్నాడని అటువంటి దేశంతో కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ట్రంపు ఆంక్ష లకు తలోగ్గి వారి షరతులకు ఒప్పుకొని మన దేశ రైతాంగాన్ని దివాలా తీసే విధంగా అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం చేసుకున్నాడని ఇప్పటికే భారతదేశంలో ఉన్న రైతాంగానికి గిట్టుబడతారు



కల్పించకుండా ఉన్న సబ్సిడీలను ఎత్తివేస్తూ రైతులను మోసం చేస్తున్నాడని స్వేచ్ఛ వాణిజ ఒప్పందంతో అమెరికా వస్తువులు కారు చౌకగా భారతదేశం లోకి దిగుమతి అయితే మన దేశ రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారవుతుందని రైతులు వ్యవసాయం నుండి తప్పుకుని కూలీ పనులకు పోయే పరిస్థితి ఏర్పడుతుందని నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు వెంటనే కేంద్ర ప్రభుత్వం అమెరికాతో చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పాకనాటి బాలు సున్నం యాదగిరి సాయిలు దండు శంకర్ ఆరుట్ల రవీందర్ దాసరి బాలస్వామి కృపాకరు దయానంద్ తదితరులు పాల్గొన్నారు



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు

**రాయికల్: జూలై 22(తెలంగాణ వాణి):**
జాతీయ పతాక దినోత్సవ సందర్భంగా బుధవారం రోజున రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రైమరీ స్కూల్ ఇందిరానగర్ కాలనీలో విద్యార్థిని విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులకు జాతీయ జెండా గురించి దాని విశిష్టత గురించి అధ్యక్షులు వాసం ప్రసాద్ వివరించారు. ఒక దేశం యొక్క స్వేచ్ఛకు సార్వభౌమాధికారానికి మరియు ఐక్యతకు ప్రతీక ఆ దేశ జెండా,జెండా కేవలం మూడు రంగుల కలయిక మాత్రం కాదు అది మన దేశ సంస్కృతి పోరాట స్ఫూర్తి కి నిదర్శనం అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కనపర్తి శ్రీనివాస్,ట్రెజరర్ సుధవేని మురళి గౌడ్,లయన్స్ క్లబ్ సభ్యులు బత్తిని భూమయ్య,మ్యకల రమేష్,కాటిపల్లి రాంరెడ్డి,ఆదిరెడ్డి దాసరి గంగాధర్ గంప ఆనందం సంకోజి అశోక్ బొమ్మ కంటి నవీన్ కురుమ సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు దొంతి సతీష్,రాజేశం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరు సీఐ రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిసిన మెట్టు కుమార్ యాదవ్



**పటాన్‌చెరు, జూలై 22 (తెలంగాణ వాణి):**
పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం. రవీంద్రను మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి నూతన బాధ్యతల స్వీకరణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్ రాజు, సతీష్, అజ్మత్ అజ్జు, అఫ్జల్, సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ లీకేజీలను వెంటనే మరమ్మతు చేయాలి: మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట, జూలై 22 (తెలంగాణ వాణి):**
వర్షాకాలంలో కలుషిత నీటి సమస్య తలెత్తకుండా తాగునీటి పైప్‌లైన్ లీకేజీలను వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి అధ్యక్షతన నిర్వహించిన వాటర్ సప్లై సిబ్బంది సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వర్షపు నీరు పైప్‌లైన్లలోకి చేరకుండా ప్రతి వార్డులో క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించడం మున్సిపాలిటీ ప్రథమ బాధ్యత అని పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మేనేజర్ జి. రాజిరెడ్డి, వాటర్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

## తొలకరి జల్లుతో పొలాల్లో నిమగ్నమైన రైతులు



**చిగురుమామిడి జులై 22 ( తెలంగాణ వాణి విలేఖరి )**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో గత రెండు నెలలుగా వర్షాలకులేక ఎండతో ఉక్కిరి ,బిక్కిరి ,అయిన రైతులకు చిరుజల్లులతో కాస్త ఉపశమనం అనిపించింది, రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లి విరిశాయి, ప్రతి సంవత్సరం వానకాలం సీజన్లో కొన్ని వేల హెక్టార్లలో వరినాట్లు వేసే వారమని, రెండు నెలలుగా వర్షాలు కురవకపోవడంతో, ఆరుతడి పంటలకు మొగ్గు చూపిన రైతులు. పంటలు వేయడానికి వెనుక ముందు ఆలోచించామని, తక్కువ హెక్టార్లలో, పత్తి, వేరుశెనగ, పెసరు, సాగు చేస్తున్నామని, రైతులు తెలిపారు. వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించకపోవడంతో, ఏ పంట వేయాలో తెలియక అయోమయములో పడ్డ రైతులు.

## ఇంటింటి ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**జగిత్యాల, జూలై 22 (తెలంగాణ వాణి):**
పత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో ఇంటింటా జరుగుతున్న ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఓలు పంపిణీ చేస్తున్న దరఖాస్తు ఫారాలను పరిశీలించిన కలెక్టర్, ప్రజలు నింపిన ఫారాలను ఆగస్టు 3లోపు సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు. ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇతర ప్రాంతాలకు మారిన వారు లేదా వేరే నియోజకవర్గంలో ఓటు నమోదు చేసుకున్న వారు సంబంధిత వివరాలను ఫారంలో నమోదు చేయాలని సూచించారు. ఫారాలు సమర్పించని వారి పేర్లు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిశీలన అనంతరం ఓటరు జాబితా నుంచి తొలగించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ షాదాబ్ హకీం, బీఎల్ఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎల్ - నినో ప్రభావంపై ప్రత్యేక సమీక్ష సమావేశం



**రాయికల్:జూలై 22 (తెలంగాణ వాణి):**
రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజున డీపీఓ / నియోజకవర్గ ప్రత్యేక అధికారి మదన్ మోహన్ మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలు మరియు ఎల్-నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.ముఖ్యంగా జలసిరి పనుల గుర్తింపు ఫార్మ్ పాండ్లు,వ్యక్తిగత మరియు కమ్యూనిటీ సోక్ పిట్లు,ఊట కుంటలు,బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాల గుర్తింపు చేసి వేగంగా అమలు చేయాలని సూచించారు.వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి విస్తృత స్థాయిలో మొక్కలు నాటడం,వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా డీ-వాటరింగ్,ఆయిల్ బాల్స్ వినియోగం,క్లోరినేషన్, దోమల నివారణ చర్యలు,పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని సూచించారు.గ్రామ పంచాయతీ సమస్యలు మరియు పెండింగ్ అంశాలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని తెలిపారు.తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకొని ప్రతి గ్రామంలో నిరంతర తాగునీటి సరఫరా ఉండేలా చూడాలని ఆదేశించారు.ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రభుత్వ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఎంపీడీఓ చిరంజీవి,ఎంపీఓ సుష్మా, ఏపీఓ దివ్య, పంచాయతీ కార్యదర్శులు,టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పార్డి(కె) రాజరాజేశ్వరస్వామి కళ్యాణ మండపానికి టెండర్ ఆమోదం

**ఆలయ కమిటీకి ప్రొసీడింగ్స్ అందజేసిన మాజీ ఎమ్మెల్యే జి. విట్టల్ రెడ్డి**



**నిర్మల్ - కుబీర్: జూన్ 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా కుబీర్ మండలం పార్డి(కె) గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థాన కళ్యాణ మండపం నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తై ఆమోదం లభించింది. దీనికి సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీని ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి.విట్టల్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి మాట్లాడుతూ అగ్రిమెంట్ ప్రక్రియ పూర్తయిన వెంటనే కళ్యాణ మండపం నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తోందని పేర్కొన్నారు.టెండర్ ఆమోదానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ రాములు, మాజీ సర్పంచ్ ఆకుల గంగాధర్,సతం రవికుమార్,వార్డు సభ్యులు మైస భూమన్న,గంట గజ్జరం, సుంకరి సాయినాథ్,సూది రాజన్నతో పాటు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దు కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం





**ఎల్లారెడ్డి, జూలై 22 (తెలంగాణ వాణి):**
తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ (టీజీసీపీఎస్ఈయూ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీపీఎస్ జనజాగరణ యాత్ర బుధవారం ఎల్లారెడ్డికి చేరుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్ నేతృత్వంలోని బృందం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావుకు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) పునరుద్ధరణ కోరుతూ వినతిపత్రం సమర్పించింది.అనంతరం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి, ఉద్యోగులు--ఉపాధ్యాయుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని ఎమ్మెల్యేను కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు.రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ మాట్లాడుతూ, ఆగస్టు 23న హైదరాబాద్‌లో జరిగే భారీ బహిరంగ సభకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, వివిధ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్ట్ లను నిరసిస్తు నల్ల బ్యాడ్జీలతో నిరసన



**మందమర్రి జులై 22 (తెలంగాణ వాణి )**
నీట్ పేపర్ లీకేజి పై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న యువత, మహిళలపై లాఠీ ఛార్జ్ చేయటాన్ని నిరసిస్తు బుధవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి ఆధ్వర్యం లో అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జి లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ డి సి సి అధ్యక్షులు రఘునా థరెడ్డి మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లను అక్రమంగా అరెస్టు చేయడంతో పాటు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ మిగతా ఎంపీల పట్ల దురుసుగా వ్యవహరించిన కేంద్ర ప్రభుత్వ వైఖరి అప్రజా స్వామికమని అన్నారు. నీట్ పేపర్ లీకేజికి భాధ్యులైన కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో డిసిసి ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పైడిమల్ల నర్సింగ్, నాయకులు బండి సదానందం యాదవ్, పట్టణ ఉఫాధ్యక్షులు ఏడుకోల పవన్ కుమార్, ఎం డి. ఇసాక్,ఎం. డి. జావీద్ ఖాన్,డిసిసి కార్యదర్శి గోపతి బానేష్ పాల్గొన్నారు.

# అమీన్పూర్ అభివృద్ధిపై ప్రత్యేక మార్క్!,

- రూ.16.53 కోట్ల పనులకు శంకుస్థాపన
- ప్రాంత రూపు రేఖలు మారేలా బృహత్తర ప్రణాళిక!
- మాటల ప్రభుత్వం కాదు' పనుల ప్రభుత్వం!
- రాష్ట్ర కార్మిక'గనుల శాఖ మంత్రి ' గడ్డం వివేక్ వెంకటస్వామి

**అమీన్పూర్ లో పర్యటన!**

**పటాన్ చెరు జులై 22 (తెలంగాణ వాణి రిపోర్టర్):**
అమీన్పూర్ ప్రాంత అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖా మంత్రి వివేక్ వెంకట స్వామి అన్నారు. జిహెచ్ఎంసి సర్కిల్ 47 పరిధిలో భారీ నిధుల విడుదల చేస్తూ ప్రభుత్వం జీ ఓ కూడా జారీ చేసిందని అన్నారం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.16.53 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు బుధవారం కార్మిక ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని ప్రధానంగా రోడ్లు, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, ఆధునిక మురుగు నీటి డ్రైనేజ్ వ్యవస్థ, తాగునీటి ప్రాజెక్టులు, కాలనీలో మౌలిక వసతుల కల్పనకు



ఈ నిధులను ఖర్చు చేయనున్నారని తెలిపారు. అమీన్పూర్ ఆదర్శంగా మారాలి అనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పనులు ప్రణాళిక బద్ధంగా చేపడుతున్నట్లు చెప్పారు. వేగంగా విస్తరిస్తున్న అమీన్పూర్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉంచి మోడల్ జిహెచ్ఎంసి గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నాణ్యతే ప్రమాణికం గా పనుల నిర్మాణంలో ఎక్కడ రాజీ పడకూడదని నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తూ



నాణ్యత ప్రమాణాల ప్రకారం పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను కాంట్రాక్టర్లను ఆయన హెచ్చరించారు. ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం సుదీర్ఘ కాలంగా అమీన్పూర్ ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజ్ రహదారుల సమస్యలకు ఈ పనులతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ , జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఏసీపి ప్రసాద్, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల డ్రపౌట్ లేకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**

**నిర్మల్, జూలై 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల డ్రాపౌట్ లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశిం రు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్యాశాఖపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న బోధన, సౌకర్యాలు, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పతి రోజూ తప్పనిసరిగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు చేయాలని చెప్పారు. ఉపాధ్యాయుల హాజరు రోజూ 90 శాతానికి తగ్గకుండా ఉండాలని పేర్కొన్నారు. నూతన విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ మిగిలి ఉంటే పూర్తి చేయాలని ఆదేశించారు. బడికి తరచూ రాని, దీర్ఘకాలికంగా హాజరుకాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారు తరగతులకు వచ్చే విధంగా చొరవ చూపాలని అన్నారు.





విద్యార్థుల అపార్ ఐడి నమోదు పూర్తి చేయాలని చెప్పారు. అపార్ ఐడి నమోదులో సాంకేతిక ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పిల్లలకి ఎవరికైనా ఆధార్ కార్డ్ లేనట్లయితే, వారు ఆధార్ కార్డు పొందేలా కృషి చేయాలన్నారు. పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో పిల్లల సంఖ్య మరింత పెంచేలా చూడాలన్నారు. అధునాతన బోధనా పద్ధతులు, బృంద చర్చలు, విద్యార్థులు - ఉపాధ్యాయుల ముఖాముఖి, నిరంతర ప్రోత్సాహం వంటి అంశాల ద్వారా చదువులో వెనుకబడిన పిల్లల ప్రగతికి పాటుపడాలన్నారు. ఎప్పటికప్పుడు పోషకులతో సమావేశాలు నిర్వహిస్తూ, అన్ని విషయాలు చర్చించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ హెచ్ఎం లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కేకే ఓ సి భూసేకరణ ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్

**మందమర్రి జులై 22 (తెలంగాణ వాణి)?ప**
మందమర్రి ఏరియాలోని కేకే ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ నిమిత్తం పెద్దనపల్లి గ్రామంలో నాన్ ఫారెస్ట్ ల్యాండ్ కు చెందిన భూసేకరణ ప్రతిపాదిత ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ కుమార్ దీపక్,సబ్ కలెక్టర్ ఐ.ఈ. ఎస్. ఎస్. డి. మనోజ్ తో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా భూసేకరణకు సంబంధించిన పటాలను, సరిహద్దులను అధికారులతో కలిసి సమగ్రంగా తనిఖీ చేశారు. ప్రాజెక్టు పురోగతి, భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయడం, స్థానిక రైతులు, నివాసితులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటంపై అధికారులకు పలు సూచనలు చేశారు.?ఈ తనిఖీ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ , కేకే ఓ సి ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంబాబు సంబంధిత రెవెన్యూ అధికారులు, సింగరేణి యాజమాన్య ప్రతినిధులు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై సమీక్షా సమావేశం



**ఎల్లారెడ్డి, జూలై 22 (తెలంగాణ వాణి):**
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో సమీక్ష, అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియను 100 శాతం విజయవంతంగా పూర్తి చేయాలని, ప్రస్తుతం 94 శాతం ఓటరు మ్యాపింగ్ పూర్తైందని తెలిపారు. మిగిలిన ప్రక్రియను వేగంగా పూర్తి చేసి అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. సమావేశం అనంతరం గ్రామాల్లో 100 శాతం ఓటర్ మ్యాపింగ్ పూర్తి చేసిన బీఎల్ఏలను ఎమ్మెల్యే మదన్ మోహన్ సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జులు, కోఆర్డినేటర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఏలు పాల్గొన్నారు.

# మోడీ హటావో దేశ్ బచావో

- విద్యార్థుల అంధకారంలోకి నెట్టిన మోడీ సర్కార్
- రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ రోషిణీ జైశ్వాల్
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేశ్
- అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్

**నర్సంపేట జూలై 22(తెలంగాణ వాణి ప్రతినిధి)**
నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర యూత్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్ అధ్యక్షతన నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ రివ్యూ సమావేశంలో జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ రోషీనీ జైశ్వాల్ , వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుతున్న ఈ బీజేపీ ప్రభుత్వాన్ని రానున్న రోజుల్లో బొందపెట్టాలి, విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం ఉనికి లేకుండా పోయింది, తక్షణమే కేంద్రవిద్యాశాఖ మంత్రి రాజీనామా చెయ్యాలి అని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లా గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రూపిక శ్రావణ్ కుమార్,




నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ములుకల మనీష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫిక్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్, ఖానాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, చెన్నారావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి హరీష్, మాజీ దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరికే ప్రవీణ్, ఖానాపూర్ మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు భూక్య అనిల్, సూదుల మహేందర్, కొలుగూరి సుమంత్, భూక్య గణేష్, దేశి సాయిపటేల్, ఉప్పుల షోలోమ్, చీకటి శివమణి, దేవోజ్ హేమంత్, కేశెట్టి పవన్, కీసరి భార్గవ్, అక్రమ్, నజీర్, లింగన్న, ఈశ్వర్, శివ, తదితరులు పాల్గొన్నారు..

## పోలీస్ స్టేషన్ లో ఎస్పి ఆకస్మిక తనిఖీ



**పలిమెల జులై 22 (తెలంగాణ వాణి)**
భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పలిమెల పోలీస్ స్టేషన్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించి,పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు,వివిధ కేసుల దర్యాప్తు పురోగతి ,పెండింగ్ కేసు ల వివరాలని సమీక్షించారు. అలాగే పోలీస్ స్టేషన్ లోని నిర్వహణ, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ తదితర అంశాలని పరిశీలించారు. అనంతరం పోలీస్ అధికా రులు మరియు సిబ్బంది తో సమావేశమై ప్రజలనుండి వచ్చే ప్రతి ఫిర్యాదుని తక్షణమే స్పందించి సత్వరమే బాధితులకి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగు పరచడం తో పాటు పెండింగ్ కేసులను త్వరిత గతిన పూర్తిచేయాలని, ప్రజలకి మరింత మెరుగైన సేవలని అందించాలని ఎస్పి అధికారులకి మరియు సిబ్బంది కి సూచించారు .

## ప్రభుత్వ వసతి గృహాల్లో పారిశుధ్ధ్యంపై దృష్టి పెట్టాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి : జూలై 22, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వనపర్తి పట్టణంలోని బాలుర గిరిజన సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేలా ప్రతిరోజూ శుభ్రత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాంనగర్ కాలనీలోని కళాశాల విద్యార్థుల గిరిజన సంక్షేమ హాస్టల్‌ను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా హాస్టల్‌లోని వంటగది, స్టోర్‌రూమ్‌ను పరిశీలించి ఆహార పదార్థాల నిల్వ, పరిశుభ్రతను తనిఖీ చేశారు. అనంతరం హాస్టల్ ఆవరణ, డ్రైనేజీ వ్యవస్థ, మరుగుదొడ్లు, ఇతర వసతులను పరిశీలించారు. హాస్టల్‌లో మొత్తం ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని ఆరా తీయగా 140 మంది సామర్థ్యానికి గాను ప్రస్తుతం 111 మంది విద్యార్థులు ఉన్నారని వార్డెన్‌ను సమాధాన మిచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన





వాతావరణం కల్పించేలా హాస్టల్‌లో ప్రతిరోజూ శుభ్రత చర్యలు చేపట్టాలని వార్డెన్‌ను ఆదేశించారు. మరుగుదొడ్లు, హాస్టల్ గదులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. హాస్టల్ సమీపంలోని నాలా చెత్త, పూడికతో ఉండటాన్ని గమనించిన కలెక్టర్ వెంటనే మున్సిపల్ కమిషనర్‌కు నాలాను శుభ్రం చేయించి డ్రైనేజీ సమస్యను పూర్తిగా పరిష్కరించాలని ఆదేశించారు. హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు నీటి సమస్య కూడా లేకుండా చూడాలని సూచించారు.
అనంతరం విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడి హాస్టల్‌లో అందుతున్న వసతులు, భోజన నాణ్యత, తాగునీరు, ఇతర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మధు, మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ ఉన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా శాంతియుతంగా నిరసన



**వనపర్తి : జూలై 22, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. మంగళవారం ఢిల్లీలో జరిగిన జంతర్ మంతర్ వద్ద లోకసభ ప్రతి పక్ష నాయకులు రాహుల్ గాంధీని, ప్రియాంక గాంధీని, జాతీయ నాయకులను అరెస్ట్ కు నిరసనగా దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్ష లీకేజీ కు నిరసనగా కేంద్ర విద్య శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి అనే డిమాండ్ తో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ, పిసిసి పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధు గౌడ్, వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి, వనపర్తి పట్టణ అధ్యక్షులు కదిరే రాములు యాదవ్, మండల అధ్యక్షులు నరహరి, వెంకటస్వామి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కౌన్సిలర్స్, సర్పంచ్ లు, పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్




**నర్సంపేట జూలై 22(తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఎస్ఐఆర్ ప్రత్యేక ఓటరు సమగ్ర సర్వే కార్యక్రమాన్ని నిబంధనకు అనుగుణంగా పారదర్శకంగా పూర్తి చేయాలని నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ , బీఎల్ఓ మరియు బీఎల్ఏ లకు సూచించారు..బుధవారం నాడు నర్సంపేట పట్టణంలోని 20వ వార్డులో నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శ్రీరామోజు రోజా రాణి, నర్సంపేట మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ తో కలిసి పాల్గొన్నారు..ఈ సందర్భంగా చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ.. వార్డులో బీఎల్ఓ, బీఎల్ఏ లు నిబంధనలకు అనుగుణంగా ఓటరు వివరాలను ఎలాంటి పొరపాటు లేకుండా నమోదు చేయాలని అవసరమైన సవరణలు సకాలంలో చేపట్టాలని సూచించారు..ప్రతి అర్హత కలిగిన ఓటరుకి పూర్తి సహకారం అందించి ఓటు హక్కు పరిరక్షణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు, బీఎల్ఏ లు, తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ ప్రజల అగ్నిధార దాశరథి

### పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా



**వనపర్తి, జూలై 22, (తెలంగాణ వాణి)**
తెలంగాణ ప్రజల కన్నీళ్లను అగ్నిధారగా మలిచి నిజాంపాలన మీదికి ఎక్కుపెట్టిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. బుధవారం కళా వేదిక ఆధ్వర్యంలో స్థానిక రేడియంట్ హై స్కూల్ లో దాశరథి 101వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకొని తెలంగాణ ప్రాంత విముక్తి కోసం ఉద్యమించిన మహనీయుడు దాశరథి కృష్ణమాచార్యులని అన్నారు.బహుభాషా పండితుడైన ఆయన నిజాం దురాగతాన్ని వ్యతిరేకిస్తూ లాఠీ దెబ్బలు తినడమేగాక జైలు జీవితాన్ని కూడా అనుభవించారని తెలిపారు. దాశరథి రచనలు పీడిత ప్రజల భావాలకు ప్రతీకగా నిలిచాయని నేటి తరం ఆయన కవిత్వాన్ని అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని శంకర్ గౌడ్ పేర్కొన్నారు. ఈనాటి కార్యక్రమంలో కళా వేదిక సభ్యులు కందూరు నారాయణ రెడ్డి, బైరోజు చంద్ర శేఖర్,దేశి రాములు యాదవ్, బండారు శ్రీనివాస్, మద్దిలేటి, రమేష్, ఉపాధ్యాయులు శైలజ, నుస్రత్, మైత్రీ,శోభ, కృష్ణవేణి,కల్యాణి,శ్రీదేవి,హేమలత, పుష్పాలత,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ పురపాలక సంఘ సాధారణ సమావేశం

**ఆదిలాబాద్, జులై : 22 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**



అదిలాబాద్ పురపాలక సంఘ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ అధ్యక్షతన నిర్వహించబడింది.సమావేశంలో మొత్తం ఐదు అంశాలు అంశాలు ఉండగా, వాటిలో రెండు అంశాలు ఆమోదం పొందగా, మిగిలిన మూడు అంశాలు కేవలం సమాచార నిమిత్తం మాత్రమే కౌన్సిల్ ముందుంచడం జరిగింది.అన్ని అంశాలు ఆమోదించ బడ్డాయి.మొదటి అంశంగా, యూసీఎఫ్ కింద రూ.68 కోట్లతో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి తొలి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఈ ప్రాజెక్టులో రాష్ట్ర ప్రభుత్వ వాటా 25 శాతం, కేంద్ర ప్రభుత్వ వాటా 25 శాతం, మిగిలిన 50 శాతం రుణం ద్వారా సమకూర్చే విధంగా ప్రతిపాదనను కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు.రెండవ అంశంగా, అదిలాబాద్ పట్టణంలో ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడానికి సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కోసం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ విజ్ఞప్తి మేరకు రూ.25 లక్షల నిధులు కేటాయించే అంశాన్ని కౌన్సిల్ ఆమోదించింది.మూడవ అంశంగా, గతంలో జిల్లా కలెక్టర్ అనుమతితో ఆమోదం పొందిన ఎనిమిది అంశాలను కౌన్సిల్‌కు సమాచార నిమిత్తం మాత్రమే తెలియజేశారు.నాలుగవ అంశంగా, న్యూస్‌పేపర్ టెండర్లకు సంబంధించిన బిల్లులను సమాచార నిమిత్తం కౌన్సిల్ ముందుంచారు.ఐదవ అంశంగా, మున్సిపాలిటీలో అప్పగించిన పనులను పూర్తి చేయని నలుగురు కాంట్రాక్టర్లను రెండేళ్ల పాటు డీబార్ చేస్తూ, ఈ కాలంలో మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి టెండర్లు లేదా పనుల్లో పాల్గొనకుండా నిషేధించే నిర్ణయాన్ని కౌన్సిల్ ఆమోదించింది.సమావేశంలో కొందరు సభ్యులు కొన్ని అంశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, మెజారిటీ సభ్యుల మద్దతుతో కౌన్సిల్ నిర్ణయాలు ఆమోదం పొందినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రకటించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ వైస్ చైర్మన్ రోహిత్, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు, బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ , ఎంఐఎం పార్టీలకు చెందిన కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి 'స్త్రీ నిధి' చేయూత

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్, జులై : 22 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి, వారి సాధికారతకు 'స్త్రీ నిధి' రుణాలు ఎంతో దోహదపడుతున్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్త్రీ నిధి క్రెడిట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్' జిల్లా సమీక్షా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు కేవలం రుణాల వినియోగానికే




పరిమితం కాకుండా, చిన్న తరహా పరిశ్రమలు, స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకుని ఆర్థికంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అర్హులైన ప్రతి మహిళా సంఘానికి సకాలంలో రుణాలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా స్త్రీ నిధి ద్వారా అందించిన ఆర్థిక సహాయం, రుణాల పంపిణీ, రికవరీ పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా సమీక్షించారు. అధికారులు, ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మహిళల సంక్షేమానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డిఆర్‌డిఓ రవీందర్, మెప్మా పిడీ రాజు, స్త్రీ నిధి జిల్లా ప్రతినిధులు, మండల సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాల ప్రదానం



**వనపర్తి, జూలై 22 (తెలంగాణ వాణి)**
: రాష్ట్ర ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం 5వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో ఆత్మగౌరవ సభ, ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం, నూతన రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సంఘ వ్యవస్థాపకులు మచ్చా నరసన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన 100 మంది విద్యార్థులను శాలువాలతో సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ముఖ్య అతిథులు విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలని, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా చింతకుంట స్వామిను రాష్ట్ర ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఈదుల రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి పత్రి లలిత, రాష్ట్ర సహాయ కార్యదర్శి చింతకుంట స్వామి, అలాగే ఆకుల శీను, మాతంగి రాములు, మెడపట్ల మల్లేష్, మెట్ల శంకర్, తిరుపతి నాయక్, నాగుల జ్యోతి, గోరుమంతుల సురేందర్, మెట్ల మౌనిక, రవీందర్, కైతార రాములు, మారుపాక స్వరూపం, మోహన్ భూపతి, జింక ఉదయ్, దాసరి శీను, స్వప్న, సంజీవ్, జె. రాము, రామకృష్ణ, భాగ్య, వీరస్వామి, రాములు, ములుగు శీను, జ్యోతి, కవిత, స్వామి తదితర రాష్ట్ర నాయకులు, విద్యార్థులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# విద్యుత్ రంగానికి రూ.56 కోట్ల ఊతం

**ఎల్‌నినో ప్రభావంతో పెరిగిన డిమాండ్‌ను సమర్థంగా ఎదుర్కొన్నాం:**
**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**తెలంగాణ వాణి,ఉమ్మడి వరంగల్ బ్యూరో,( జూలై 22 ) :**
రాష్ట్రంలో విద్యుత్ రంగ మౌలిక వసతుల విస్తరణకు రూ.56 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. నక్కలగుట్టలోని టీజీఎన్‌పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాకాలంలోనూ విద్యుత్ డిమాండ్ 16,500 మెగావాట్లకు పెరిగినా, జలవిద్యుత్ ఉత్పత్తి 2 వేల మెగావాట్లు తగ్గినా రాష్ట్రంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేశామని భట్టి తెలిపారు. రాష్ట్రంలో పవర్‌కట్ లేదని, ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడే తాత్కాలిక అంతరాయాలను పవర్‌కట్‌గా భావించవద్దన్నారు.దేశంలోనే తొలిసారిగా 'ఎలక్ట్రిసిటీ అంబులెన్స్' సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. 1912 హెల్ప్‌లైన్‌ను ఏఐతో అనుసంధానించి ఫిర్యాదులను వేగంగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. గృహజ్యోతి పథకం కింద 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, వ్యవసాయ రంగానికి భారీగా సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. విధి నిర్వహణలో మరణించే విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు




రూ.1.20 కోట్ల ప్రమాద బీమా కల్పించామని వెల్లడించారు.రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిని విస్తరించాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. ఇళ్ల పైకప్పులు, ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని, భద్రకాళి ఆలయ పరిసర నీటి వనరుల్లో ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టుల అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కె.ఆర్. నాగరాజు, కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయి, డాక్టర్ సత్యశారద, టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హామీలు ఇచ్చి.. ఉద్యోగాలు మరిచారు!"

- నిరుద్యోగులకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ యాప్
- కేటీఆర్ 50వ జన్మదినం సందర్భంగా ఆవిష్కరణ..
- 50 కిలోల కేక్ కట్ చేసిన బీఆర్ఎస్ నేతలు

**తెలంగాణ వాణి,ఉమ్మడి వరంగల్ బ్యూరో, (జూలై 22) :**
నిరుద్యోగ యువతీ, యువకులు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ యాప్‌ను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ నేత దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. కేటీఆర్ 50వ జన్మదినాన్ని పురస్కరించుకొని దివ్యాంగుల సహకార సంస్థ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో హనుమకొండలో నిరుద్యోగుల కోసం రూపొందించిన ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ యాప్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, ఆరూరి రమేష్, మాజీ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, నాగుర్ల వెంకన్న, మర్రి యాదవ రెడ్డి, నేషనల్ మోటివేషన్ స్పీకర్ ఆకెళ్ల రాఘవేంద్ర తదితరులు హాజరయ్యారు. అనంతరం కేటీఆర్ 50వ జన్మదినం సందర్భంగా 50 కిలోల కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ నాయకత్వంలో నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. స్వరాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా అనేక ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినప్పటికీ వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. నిరుద్యోగుల పక్షాన బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఉచిత ఆన్‌లైన్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకొని యువత తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు.దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. కేసీఆర్ నీళ్లు, నిధులు, నియామకాలపై ప్రత్యేక దృష్టి సారించి తెలంగాణ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. కేటీఆర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌తో పాటు ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ పెద్ద కంపెనీలు, పరిశ్రమలు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు.మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై 2001 నుంచి కేసీఆర్ పోరాడారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ



హయాంలో లక్షలాది ఉద్యోగాల భర్తీ జరిగినప్పటికీ ఆ విషయాన్ని రాజకీయ ప్రచారంగా ఉపయోగించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలతో అధికారంలోకి వచ్చి యువతను మోసం చేసిందని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని యువత ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. నిరుద్యోగ సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. గోదావరి జలాలను వినియోగించకుండా సముద్రంలో కలుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వ్యవసాయ రంగానికి సాగునీరు అందించకపోతే పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని విమర్శించారు. రెండు లక్షల ఉద్యోగాల హామీని అమలు చేయాలని, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువతకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో కళాకారుల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కేటీఆర్ జన్మదినం సందర్భంగా రూపొందించిన ప్రత్యేక ఆడియో విజువల్ ప్రదర్శనను చూసి పలువురు భావోద్వేగానికి గురయ్యారు. తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర సాధనలో కేటీఆర్ పోషించిన పాత్రను గుర్తుచేసే దృశ్యాలు యువతను ఆకట్టుకున్నాయి.అనంతరం అతిథులను వాసుదేవరెడ్డి పూలబొకేలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, విద్యార్థి ఉద్యమకారులు, నిరుద్యోగ యువతీ, యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## ప్రజలకు సేవే లక్ష్యంగా పనిచేయాలి: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, జూలై 22 (తెలంగాణ వాణి):**
జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో ప్రతి పోలీసు విధులు నిర్వహించాలని సూచించారు.వర్షాకాలంలో నదులు, వాగులు, వంకలు, బ్రిడ్జిల వద్ద అప్రమత్తంగా ఉండాలని, గంజాయి, గుడుంబా, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని ఆదేశించారు. అలాగే రాత్రి గస్తీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ట్రాఫిక్ నియంత్రణ, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ పి. మౌనిక, ఉట్నూర్ ఏఎస్పీ ఋత్విక్ సాయి కొట్టే, డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అందరి బాధ్యత

### -సీఐ మన్మథ కుమార్




**చౌటుప్పల్ జులై 22 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ మండల పరిధిలోని ఎంజేపీటీ పాఠశాలలో బుధవారం రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మన్మథ కుమార్ మాట్లాడుతూ.. .వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీటుబెల్ట్ ధరించాలని సూచించారు. మొబైల్ డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు, జీబ్రా క్రాసింగ్ నియమాలు పాటిస్తేనే ప్రమాదాలను నివారించవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ ఆంజనేయులు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రజలకు ఇబ్బందికరంగా మారిన బెల్ట్ షాపులను తొలగించండి

### ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ కి వినతి



**పాల్వంచ, జులై 22 (తెలంగాణ వాణి)**
కొత్తగూడెం కార్పొరేషన్ పాల్వంచ పట్టణంలోని ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ ను ని కలిసిన పలువురు బిఆర్ఎస్ నాయకులు అల్లూరి సెంటర్ లోని ప్రజలకు ఇబ్బందికరంగా మారిన రెండు బెల్ట్ షాపులను తొలగించాలని వినతి పత్రం అందజేసి గుడి పక్కన బెల్టు షాపులు పెట్టడం వలన గుడికి వచ్చే భక్తులకు మరియు లోకల్ బస్టాండ్ సమీపంలో ఉండడం వలన అటుగా వెళుతున్నటువంటి కాలేజీ విద్యార్థినీలకు కేటీపీఎస్ ఉద్యోగస్తులకు ఇబ్బందికరంగా మారాయన్నారు. సమయపాలన లేకుండా ఇష్టారీతిన నడుపుతున్నారని అర్ధరాత్రి వరకు అమ్మకాలు జరగటం వలన గొడవలు జరుగుతున్నాయని చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రజలకు ఇబ్బందికరంగా మారి భయాందోళనకు గురవుతున్నారని అంతే కాకుండా షాప్ పరిసర ప్రాంతాల్లో మూత్ర విసర్జన చేస్తున్నారని వివరించి అట్టి బెల్ట్ షాపులను తక్షణమే తొలగించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరుకోవడం జరిగింది సానుకూలంగా స్పందించిన ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ గారు తక్షణమే సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వై ఆర్ నాయుడు (డిష్ నాయుడు), రంగయ్య, దుర్గాప్రసాద్, ఆర్వి రమణా చౌదరి, వాసుమల్ల గౌతం, తదితరులు పాల్గొన్నారు

## పాము కాటుకు గురైన మహిళకు 108 సిబ్బంది సకాలంలో వైద్యం



**టేకులపల్లి, జూలై 22 (తెలంగాణ వాణి):**
టేకులపల్లి మండలం కోక్యతండ గ్రామానికి చెందిన డి. సరోజ (35) పత్తి చేలో పని చేస్తుండగా విషపాము కాటుకు గురైంది.సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ రమ్యకృష్ణ, పైలట్ వెంకటరామారావు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని ప్రథమ చికిత్స అందించి బాధితురాలిని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి రెఫర్ చేశారు. ప్రస్తుతం బాధితురాలి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని సమాచారం. సకాలంలో స్పందించి ప్రాణాపాయం నుంచి కాపాడిన 108 సిబ్బందికి బాధితురాలి కుటుంబ సభ్యులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆశ్రమ పాఠశాల, లింక్ కెనాల్ భూసేకరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్





**జూలూరుపాడు, జూలై 22 (తెలంగాణ వాణి):**
మండలంలోని పడమటి నర్సాపురం ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ సందర్శించి భోజనశాల, వంటగది, పరిసరాలను పరిశీలించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారి చదువులు, బోధనపై ఆరా తీసి, నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన లింక్ కెనాల్ భూసేకరణ పనులను పరిశీలించి, ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసి ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిబంధనల మేరకు భూసేకరణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

**మేయర్ మూడ్ గణేష్**



**కొత్తగూడెం, జులై 22 (తెలంగాణ వాణి**
) నగరపాలక సంస్థ పరిధిలోని సమస్యల పరిష్కారానికి అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయాలని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ అన్నారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో కమీషనర్ సుజాతతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేషన్ పరిధిలోని కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ ప్రాంతాల నుండి పలువురు పలు సమస్యలపై వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి సారిగా స్థానిక ఎంఎల్ఏ కూనంనేని ఆదేశాల మేరకు ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, ఇక నుండి ప్రతీ బుధవారం ప్రజావాణి నిర్వహిస్తామన్నారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రతీ సమస్యను అధికారులు చిత్తశుద్ధితో క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. ప్రజలు కార్యాలయానికి ఫిర్యాదులతో రాకుండా వారి సమస్యలను వార్డుల వారీగా తెలుసుకుని పరిష్కరించాలన్నారు. అధికారులు సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అంతా సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ అధికారులమైన మనం ప్రజా సమస్యల పరిష్కారానికే ఉన్నామని, దీనిని ప్రతీ ఒక్కరూ గమనంలో ఉంచుకోవాలన్నారు. ఒక ప్రణాళికా బద్దంగా ప్రాధాన్యతా క్రమంలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ విజయానంద్, మేనేజర్ సత్యనారాయణ ప్రసాద్, రవీందర్, నవీన్, శ్రీనివాస్, అశోక్ చౌహాన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులను వేధిస్తే కఠిన చర్యలు: సంక్షేమ శాఖ అధికారి హేమలత భార్గవి



**మెదక్, జూలై 22 (తెలంగాణ వాణి):**
వృద్ధులపై శారీరక, మానసిక, ఆర్థిక వేధింపులు, ఆస్తి కోసం ఒత్తిడి చేయడం, ఇంటి నుంచి బయటకు పంపించడం వంటి చర్యలు చట్టరీత్యా నేరమని జిల్లా సంక్షేమ శాఖ అధికారి హేమలత భార్గవి హెచ్చరించారు. **Maintenance and Welfare of Parents and Senior Citizens Act,** 2007 ప్రకారం తల్లిదండ్రుల పోషణ, వైద్య సంరక్షణ, నివాసం కల్పించడం పిల్లల చట్టబద్ధమైన బాధ్యత అని తెలిపారు. అలాగే వృద్ధులను వేధించడం, కొట్టడం, బెదిరించడం, ఆస్తి కోసం హింసించడం వంటి చర్యలపై భారతీయ న్యాయ సంహిత (**BNS**) ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. వృద్ధుల పేరున్న ఆస్తులపై వారికి పూర్తి హక్కు ఉంటుందని, బలవంతంగా స్వాధీనం చేసుకోవడం లేదా వేధించడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. వృద్ధులపై వేధింపులు జరిగితే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. తల్లిదండ్రులను గౌరవించడం మన సంస్కృతి, వారిని రక్షించడం ప్రతి ఒక్కరి చట్టబద్ధమైన బాధ్యత అని హేమలత భార్గవి పేర్కొన్నారు.

## విద్యుత్ కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి: భూక్య జంపన్న




**ములుగు, జూలై 22 (తెలంగాణ వాణి):**
విద్యుత్ ఆర్టిజన్లు, అన్‌మ్యాన్ వర్కర్లు సమ్మె విరమించిన సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న డిమాండ్ చేశారు. ఏప్రిల్ 8న ప్రారంభమైన సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్న ఉద్యోగులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని, సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలు కూడా చెల్లించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. విద్యుత్ శాఖలో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యోగుల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని భూక్య జంపన్న హెచ్చరించారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మళ్లాలి

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- వచ్చే జూన్ వరకు త్రాగునీటికి సరిపడా నీటి వినియోగంపై కార్యాచరణ సిద్ధం
- రాజీవ్ కాలువ ద్వారా గోదావరి జలాలను తిరిగి ఖమ్మం వైపు మళ్లించే వినూత్న ప్రయోగం కొనసాగుతోంది
- వరి,మిర్చికి బదులుగా ఆయిల్‌పామ్, చిరుధాన్యాలు,పప్పుధాన్యాల సాగుపై రైతులు దృష్టి పెట్టాలి
- 175 లక్షల యూఐడీఎఫ్ నిధులతో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన
- వి.వెంకటాయపాలెం డీప్‌కట్ వద్ద గోదావరి జలాలను పరిశీలించిన మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్





**ఖమ్మం, జూలై :22 (తెలంగాణ వాణి)**
త్రాగునీటిని కాపాడుకుంటూ,రైతులు అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మళ్లాలని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార, చేనేత,జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కలిసి వి.వెంకటాయ పాలెం డీప్‌కట్ వద్ద గోదావరి జలాల పరిస్థితిని పరిశీలించారు. అనంతరం అధికారులు, ఇంజినీర్లతో ప్రస్తుత నీటి లభ్యత,త్రాగునీటి సంరక్షణ, గోదావరి జలాలను ఖమ్మం వైపు మళ్లించే కార్యాచరణాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాజెక్టుల్లో నీటి లభ్యత పరిమితంగా ఉన్నందున ప్రతి చుక్క నీటిని జాగ్రత్తగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లా కలెక్టర్ సూచించిన విధంగా రైతులు ఆయిల్‌పామ్,చిరుధాన్యాలు,పప్పు ధాన్యాలు వంటి తక్కువ నీటిఅవసరమున్న పంటలను సాగు చేయాలని సూచించారు. ఏప్రిల్ 2026 నుంచే అధికారులు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తున్నప్పటికీ రైతులు వరి సాగుపై పట్టుబడితే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. 1977లో వచ్చిన కరువు కంటే ప్రస్తుతం వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్న సూపర్ ఎల్‌నినో ప్రభావం మరింత తీవ్రమై ఉండే అవకాశముందని అన్నారు.ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో దీని ప్రభావం పెరిగి భూగర్భ జలాలు మరింత తగ్గే అవకాశం ఉందని, త్రాగునీటి పరిరక్షణపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఖమ్మం జిల్లాకు కృష్ణా జలాలు మాత్రమే సరిపోవని, దశాబ్దాలుగా గోదావరి జలాలను తీసుకురావాలనే ప్రజల ఆకాంక్ష ఉందన్నారు.గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న సమయంలో సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించి శ్రీరాముడి పేరుతో 'సీతారామ' ప్రాజెక్టుగా నామకరణం చేశామని తెలిపారు. ప్రస్తుతం ఆ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు జిల్లాకు అందుతున్నాయని చెప్పారు.ఇంజినీర్ల సూచనల మేరకు వైరాకు తరలించిన గోదావరి నీటిని రాజీవ్ కాలువ షట్టర్లు మూసివేసి తిరిగి ఖమ్మం వైపు మళ్లించే ప్రయోగం జరుగుతోందన్నారు. మంచుకొండతో పాటు ఇతర ఎత్తిపోతల వ్యవస్థల ద్వారా చెరువులు నింపి, మంచుకొండ ఓవర్‌ఫ్లోను మున్నేరులోకి మళ్లించడం ద్వారా ఖమ్మం నగర త్రాగునీటి అవసరాలను తీర్చేప్రయత్నం చేస్తున్నామని వివరించారు. అవసరమైతే డీప్‌కట్ నుంచి మంచుకొండకు ఎత్తిపోతల ద్వారా నీటిని తరలించే అత్యవసర ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.సుమారు రూ.90 కోట్లతో నిర్మించిన రాజీవ్ కాలువ వల్ల రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పరిస్థితి ఏర్పడిందని, ఇది సాగునీటి రంగంలో విశేష విజయమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు సాంకేతిక సూచనలు అందించి విజయవంతంగా పూర్తి చేసిన ఇంజినీర్లను ప్రత్యేకంగా అభినందించారు.పశ్చిమాసియా యుద్ధాల ప్రభావంతో బొగ్గు,గ్యాస్ కొరత ఏర్పడి విద్యుత్ సరఫరా,యూరియా ఉత్పత్తిపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు.రైతులకు పారదర్శకంగా యూరియా అందించేందుకు ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్‌ను ప్రవేశపెట్టిందని, ఇది పూర్తిగా రైతుల సంక్షేమం కోసమేనని చెప్పారు. రాజకీయ ప్రేరేపణలను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.వీబీజీఆర్ఏఎం నిధులను వినియోగించి ఎన్ఎస్‌పీ కాలువల్లో పెరిగిన పొదలను తొలగించాలని జిల్లా కలెక్టర్‌కు మంత్రి సూచించారు.ఖమ్మం నగరంలో ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని, విద్యుత్ స్తంభాల సమీపంలో మొక్కలు నాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాజెక్టుల్లో నీటి లభ్యత చాలా తక్కువగా ఉందని,రాబోయే నెలల్లో వర్షాలు కురవకపోతే త్రాగునీటి సమస్య కూడా తలెత్తే అవకాశముందని అన్నారు. అందుబాటులో ఉన్న నీటిని అత్యంత పొదుపుగా వినియోగిస్తూ వచ్చే జూన్-2027 వరకు త్రాగునీటి అవసరాలు తీరేలా కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు.ఇప్పటి వరకు గోదావరి జలాలను వైరాకు తరలించామని, ప్రస్తుతం రాజీవ్ కాలువ షట్టర్లను మూసివేసి గోదావరి నీటిని తిరిగి ఖమ్మం వైపు మళ్లించి పాలేరు రిజర్వాయర్ ను నింపే అవకాశాలను ఇంజినీర్లు, నిపుణులు పరిశీలిస్తున్నారని చెప్పారు. ఈ ప్రక్రియను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.ఈ ప్రయోగం ద్వారా త్రాగునీటి సమస్యను అధిగమించగలమనే విశ్వాసం ఉందన్నారు. అయితే వర్షాలు లేకుంటే వరి, మిర్చి వంటి అధిక నీటి అవసరమున్న పంటల సాగు కష్టసాధ్యమవుతుందని హెచ్చరించారు. నీరు కనిపిస్తున్నదని నిర్లక్ష్యం చేయకుండా అధికారులు సూచిస్తున్న ప్రత్యామ్నాయ పంటలనే సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.అనంతరం మంత్రి ఖమ్మం నగరంలోని 3, 4, 5 డివిజన్లలో యూఐడీఎఫ్ నిధులతో రూ.175 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సీసీ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో సుడా ఛైర్మన్ పువ్వాల్ల దుర్గా ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ ఛైర్మన్ హన్మంతరావు, సిఇ ఇరిగేషన్ శ్రీనివాస రెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు, డిపిఓ రాంబాబు,వివి పాలెం గ్రామ సర్పంచ్ కాపా ఆదినారాయణ,వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు...

## విచ్ఛిన్నకర రాజకీయాలు చేస్తున్నారు: రాహుల్‌పై రాంచందర్ రావు



కాంగ్రెస్ పార్టీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అవలంబిస్తున్న దేశవ్యతిరేక, విచ్ఛిన్నకర రాజకీయాలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు విమర్శించారు. కాంగ్రెస్ నాయకత్వంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటు కీలక సమావేశాలు జరుగుతున్న సమయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన రాహుల్ గాంధీ, సభను బహిష్కరించి వీధి నాటకాలకు తెరలేపారని విమర్శించారు. నీట్ పరీక్ష లీకేజీ అంశంపై సభలో చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసినప్పటికీ, సమాధానం చెప్పలేక చర్చ నుంచి పారిపోయిన రాహుల్ గాంధీ, ప్రధాని నివాసం ముట్టడికి దిగడం ఆయన అపరిపక్వతకు, చట్టసభల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం పురోగమిస్తుంటే, తట్టుకోలేక రాహుల్ గాంధీ, కేజ్రీవాల్‌ల ప్రేరణతో విచ్ఛిన్నకర శక్తులు దేశాన్ని విడగొట్టేందుకు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. గతంలో రైతు ఉద్యమం ముసుగులో, షాహీన్ బాగ్ ఆందోళనలో ఏ విధంగానైతే దేశవ్యతిరేక శక్తులు హైజాక్ చేశాయో, నేడు 'సీజేపీ' పేరుతో జరుగుతున్న ధర్నా కూడా అదే తరహాలో సాగుతోందని రాంచందర్ రావు గారు ఆందోళన వ్యక్తం చేశారు.
ఢిల్లీలో నిరసనకు దిగిన వారిలో అసలు నీట్ విద్యార్థులే లేరని, కేవలం యాంటీ సోషల్, అల్ట్రా లెఫ్ట్ మూకలను జమ చేసి ఆందోళనలు చేయిస్తున్నారని పేర్కొన్నారు. సదరు నిరసనల్లో ఆర్టికల్ 370 పునరుద్ధరణతో పాటు చైనా, పాకిస్తాన్‌లకు మద్దతుగా దేశవ్యతిరేక నినాదాలు చేయడం దిగ్భ్రాంతికరమన్నారు. ఇతర దేశాల నుంచి వస్తున్న కోట్లాది రూపాయల విదేశీ మాయలో పడి రాహుల్ గాంధీ విదేశీ ఏజెంట్‌లా మారి బంగ్లాదేశ్, నేపాల్ తరహాలో యువతను రెచ్చగొట్టే కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. అయితే భారతీయ యువత దేశభక్తి కలిగిన వారని, దేశం కోసం ప్రాణాలిస్తారు తప్ప ఇలాంటి కుట్రలకు లొంగరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న ఈ విధ్వంసకర, 'తుక్డే తుక్డే' రాజకీయాలకు వ్యతిరేకంగా బిజెపి పోరాటం కొనసాగుతుంతుందని, పోలీసుల అరెస్టులకు భయపడేది లేదని తేల్చిచెప్పారు.

## కొడంగల్‌ను దెబ్బతీసేందుకు కుట్రలు.. తిప్పికొట్టండి



కొడంగల్: సొంత గడ్డ కొడంగల్ రాజకీయ పునాదులను దెబ్బతీసేందుకు ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని, ఆ కుట్రలను కాంగ్రెస్ శ్రేణులు తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ఘాటుగా పిలుపునిచ్చారు. కొడంగల్‌లోని తన సొంత నివాసంలో స్థానిక నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లతో (దీూూ) నేడు బుధవారం నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) సమీక్షా సమావేశంలో సీఎం దిశానిర్దేశం చేశారు.

**అక్కడే నా బలం.. అందుకే ఈ కుట్రలు!**
రాష్ట్ర స్థాయిలో తనను రాజకీయంగా బలహీనపర్చాలంటే ముందుగా కొడంగల్‌లో కాంగ్రెస్ బలాన్ని దెబ్బతీయాలనే వ్యూహంతో ప్రతిపక్షాలు పనిచేస్తున్నాయని సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేర్లు వేరైనా బీజేపీ, బీఆర్ఎస్ లక్ష్యం ఒక్కటేనని, బీజేపీ-బీఆర్ఎస్ కలిసి కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్లను, ముఖ్యంగా ూజ, ూ, మైనారిటీల ఓట్లను తొలగించేందుకు గూడుపుఠాణి చేస్తున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల సమగ్ర అభివృద్ధి కోసం తాను రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని, ఈ క్రమంలో కొడంగల్‌లో కుట్రలు చేసేవారికి రాజకీయంగా సరైన బుద్ధి చెప్పే బాధ్యత స్థానిక కార్యకర్తలపైనే ఉందన్నారు.

**22% ఓట్లు పెండింగ్.. అత్యంత ప్రమాదకరం!**
నియోజకవర్గంలోని ఓటర్ల నమోదు ప్రక్రియపై సీఎం రేవంత్ రెడ్డి గణాంకాలతో సహా హెచ్చరించారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 1,96,620 ఓట్ల ప్రక్షాళన పూర్తయింది. ఇంకా 54,635 మంది ఓటర్ల నమోదు పెండింగ్‌లో ఉండిపోయింది. మొత్తం ఓట్లలో దాదాపు 22 శాతం నమోదు కాకపోవడం ముమ్మాటికీ ప్రమాదకరమని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా పెద్ద మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

**ఈ నెల 30న డెడ్‌లైన్.. ఇంటింటికీ దీూూలు!**
**SIR** ప్రక్రియకు అధికారికంగా ఆగస్టు 3 వరకు గడువు ఉన్నప్పటికీ, ఈ నెల 30 నాటికి కొడంగల్‌లో 100% ఓటరు ప్రక్షాళన పూర్తి చేయాలని కార్యకర్తలకు డెడ్‌లైన్ విధించారు. ప్రతి దీూూ ఇంటింటికీ వెళ్లి ఓటరు వెరిఫికేషన్ ఫారాలు పూర్తి చేయించాలని, ఎన్నికల అధికారులకు సరైన వివరాలు అందించి అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.
సమావేశంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, జాయింట్ కలెక్టర్ వెంకటాచారి, తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఆర్. గురునాథ్ రెడ్డి, కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముద్దప్ప, మాజీ ఎమ్మెల్యే జగ్గప్ప, పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీ కల్వ సుజాత, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు యూసుఫ్, కొడంగల్ మున్సిపల్ ఛైర్మన్ నందారం ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు వెంకట్రావు, నరసింహులు గౌడ్, గుళ్ల నరసింహులు, నరేందర్, వర్ల విజయ్‌కుమార్, జంగం వీరన్న, ధర్‌సింగ్, కృష్ణంరాజ్, బోడి వెంకట్ రెడ్డి, రెడ్డి శ్రీనివాస్ పాటు కొడంగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు (దీూూలు), పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రొయ్యూరు గ్రామంలో వరద నీటి తొలగింపు చేపట్టిన పంచాయతీ



**ఏటూరునాగారం, జూలై 22 (తెలంగాణ వాణి):**
గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో రొయ్యూరు గ్రామంలో నిల్వైన వరద నీటిని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో తొలగించారు. గ్రామ సర్పంచ్ కావిరి అర్జున్ ఆధ్వర్యంలో జేసీబీతో కాలువలు తవ్వించి నీరు బయటకు వెళ్లేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. అవసరమైతే మరిన్ని పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. గ్రామ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జ్వరం లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డోంగిరి మధుబాబు, వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టీజీసీజీటీఏ ఎన్నికలు ఏకగ్రీవం



**మెదక్, జూలై 22 (తెలంగాణ వాణి):**
మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ కళాశాల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం (టీజీసీజీటీఏ) ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. అన్ని పదవులకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగినట్లు ఎన్నికల అధికారి డాక్టర్ నాగేంద్ర రావు తెలిపారు. అధ్యక్షురాలిగా వృక్షశాస్త్ర విభాగ అధ్యాపకురాలు డాక్టర్ ఆర్. శ్రీలత, కార్యదర్శిగా వాణిజ్యశాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ బి. శరత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన కార్యవర్గానికి అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు. అధ్యాపకుల సమస్యల పరిష్కారం, కళాశాల అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేస్తామని నూతన అధ్యక్షురాలు డాక్టర్ ఆర్. శ్రీలత, కార్యదర్శి డాక్టర్ బి. శరత్ రెడ్డి తెలిపారు.

## చైన్ స్నాచర్ అరెస్ట్...

ఏలూరు రూరల్ మండలం శ్రీపర్రు వంతెన సమీపంలో చేపలు విక్రయిస్తున్న వృద్ధ మహిళ వద్ద చేపలు కొనుగోలు చేస్తున్నట్లు నటించి మెడలోని సుమారు రూ. లక్ష విలువైన బంగారు నానుత్రాడును లాక్కొని పరారైన నిందితుడిని ఏలూరు రూరల్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్ ఆదేశాల మేరకు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ కె. రామకృష్ణ నేతృత్వంలో ఎస్ఐ వి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం గాలింపుచేపట్టింది.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com